అమృతాంజనము
నొప్పులకు దివ్యౌషధము

Regd No M 1118

సంపుటం 46 సంచిక 97

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

కె.వి.ఆర్.గం
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

శుక్రవారం 3-7-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

గోదావరి డెల్టాలో మరో 80 వేల ఎకరాల దాళవా సాగుకు నీరు

స్థానికసలహాసంఘాలతో ప్రభుత్వ ప్రతినిధుల చర్చలఫలితంగా నిర్ణయం

తోటప్రాంతాలకు కూడా రెండో పంటకు సదుపాయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 2 గోదావరిడెల్టాక్రింద మూడు లక్షల యాభై వేల యకరాల్లో ఇకనుంచి ఏటా నీరు అందజేయడానికి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ యం టి. రాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ యల్ వెంకట కృష్ణఅయ్యర్ గోదావరిడెల్టాల నీటిపారుదల సలహా సంఘాలతో సమాలోచనలు జరిపిన ఫలితముగా నిర్ధారణఅయింది. ఇదివరకు ఏటా 2 లక్షల 70 వేల యకరాలకు మాత్రం దాళవాపంటకు గోదావరిడెల్టాలో నీరు అందజేయబడుతోంది.

అదీగాక, గోదావరి తూర్పు డెల్టా, గోదావరి పశ్చిమ డెల్టాలలో మూడేళ్ళ కొకసారి దాళవాపు నీరు అందే భూములకు చాలాకాలికి ప్రస్తుతం జరిగిన నిర్ణయంవల్ల సంవత్సరం విడిచి సంవత్సరం దాళవాపు నీరు అందుతుంది. ఈ మూడు లక్షల 50 వేల యకరాల్లో దాళవాపంటకు నీరు అందజేయబడటమే గాక చెరుకుపంటకే భూములు, తోటలు వేసే భూములకాలవలు నిర్ధారణ చేసి అక్కడకూడా దాళవాపు అవకాశం కల్పించారు.

గోదావరి డెల్టాక్రింద దాళవాపంటకు నీరు అందజేసే విషయంలో పిఠాపురం, అండాళీశవలు, తమ భూములకు నీరు అందాలని ఆందోళనలు కొందరు రైతులు ఉద్యోగులు, అధికారుల అక్రమ మార్గాలకు దిగడం జిల్లా ప్రజలకు అనుభవమే. ఈ తంతును అంతంచేసి గోదావరి డెల్టాక్రింద భూములకు దాళవాపు నీరు ఎంతవరకు అందజేయ సాధ్యమో, ఏఏ భూములకు సమంజసముగా నీరు దాళవాపు అందజేయవచ్చునో ప్రజాప్రతినిధులు విచారించి కొన్ని ఉత్తమ సూత్రాలను నిర్ణయించినట్లనిగా రాష్ట్రప్రభుత్వం రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎం టి రాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్ వెంకట కృష్ణయ్యర్ లను నియమించింది. వారు జూలై 31-వ తేదీన ధవళేశ్వరంలో సమావేశమై గోదావరి తూర్పు, పశ్చిమ మధ్య డెల్టాలలో ఉన్న నీటిపారుదల సలహాసంఘాల సభ్యులతో సమాలోచనలు జరిపారు. ఇందులో కొంచెం ఇంచుమించు ఉభయజిల్లాల శాసన సభ్యులు ఉన్నారు. ఈసమాలోచనల్లో తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ వి ప్రకాశరెడ్డి, పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ దిలీప్‌కుమార్, గోదావరి డెల్టా సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కాకి శ్రీనివాసరావు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

గోదావరి డెల్టాక్రింద 3 లక్షల 50 వేల యకరాల్లో పూర్తిదాళవాపంట పండుతోంది. రెండోపంటకు అనగా దాళవాపు గోదావరిలో నీరు తిప్పుకునే ప్రధాన హక్కు వ్యక్తులకు సంబంధించిన కాలవలకు నీరు తగినంత అందక ఇంతవరకు 2 లక్షల 70 వేల యకరాలకే నీరు అందజేయబడుతోంది.

ప్రజా ప్రతినిధులతోను, అధికారులతోను సమాలోచనలు జరిగిన ఫలితముగా దాళవాపంట స్థిరీకరణ గూర్చి ఈ క్రింది సూత్రాలు పునః నిర్ధారణ అయినవి.

పర్జభూములకు ముందు దెబ్బతిన్న భూములు, ఉప్పెన కెరటము, సముద్ర

(4 వ పేజీ చూడుడు)

యలమంచిలి ఆసుపత్రి

ప్రభుత్వ నిర్వహణ

యలమంచిలి జూలై 1: యలమంచిలిలో బాలాకాలంగా ఉంటున్న లోకల్‌బోర్డ్ ఆసుపత్రి ఇకనా ప్రభుత్వ ఆసుపత్రిగా మారినది. ఈ ఆసుపత్రిని విశాఖపట్నం జిల్లా వైద్యశాఖ మహాయోద్యోగికి జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి పర్సనల్ ఆఫీసరు వారు స్వాధీనం చేశారు. వేటినుంచి ఇది ప్రభుత్వ ఆసుపత్రి ఇక వైద్య సౌకర్యాలు ఎక్కువై మాతా శిశు సంరక్షణ కేంద్రంకూడా ఏర్పడుతుందని ఆశిస్తున్నారు (స్వ వి)

తోటప్రాంతాలకు కూడా రెండో పంటకు సదుపాయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 2 గోదావరిడెల్టాక్రింద మూడు లక్షల యాభై వేల యకరాల్లో ఇకనుంచి ఏటా నీరు అందజేయడానికి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ యం టి. రాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ యల్ వెంకట కృష్ణఅయ్యర్ గోదావరిడెల్టాల నీటిపారుదల సలహా సంఘాలతో సమాలోచనలు జరిపిన ఫలితముగా నిర్ధారణఅయింది. ఇదివరకు ఏటా 2 లక్షల 70 వేల యకరాలకు మాత్రం దాళవాపంటకు గోదావరిడెల్టాలో నీరు అందజేయబడుతోంది.

అదీగాక, గోదావరి తూర్పు డెల్టా, గోదావరి పశ్చిమ డెల్టాలలో మూడేళ్ళకొకసారి దాళవాపు నీరు అందే భూములకు చాలాకాలికి ప్రస్తుతం జరిగిన నిర్ణయంవల్ల సంవత్సరం విడిచి సంవత్సరం దాళవాపు నీరు అందుతుంది. ఈ మూడు లక్షల 50 వేల యకరాల్లో దాళవాపంటకు నీరు అందజేయబడటమే గాక చెరుకుపంటకే భూములు, తోటలు వేసే భూములకాలవలు నిర్ధారణ చేసి అక్కడకూడా దాళవాపు అవకాశం కల్పించారు.

గోదావరి డెల్టాక్రింద దాళవాపంటకు నీరు అందజేసే విషయంలో పిఠాపురం, అండాళీశవలు, తమ భూములకు నీరు అందాలని ఆందోళనలు కొందరు రైతులు ఉద్యోగులు, అధికారుల అక్రమ మార్గాలకు దిగడం జిల్లా ప్రజలకు అనుభవమే. ఈ తంతును అంతంచేసి గోదావరి డెల్టాక్రింద భూములకు దాళవాపు నీరు ఎంతవరకు అందజేయ సాధ్యమో, ఏఏ భూములకు సమంజసముగా నీరు దాళవాపు అందజేయవచ్చునో ప్రజాప్రతినిధులు విచారించి కొన్ని ఉత్తమ సూత్రాలను నిర్ణయించినట్లనిగా రాష్ట్రప్రభుత్వం రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎం టి రాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్ వెంకట కృష్ణయ్యర్ లను నియమించింది. వారు జూలై 31-వ తేదీన ధవళేశ్వరంలో సమావేశమై గోదావరి తూర్పు, పశ్చిమ మధ్య డెల్టాలలో ఉన్న నీటిపారుదల సలహాసంఘాల సభ్యులతో సమాలోచనలు జరిపారు. ఇందులో కొంచెం ఇంచుమించు ఉభయజిల్లాల శాసన సభ్యులు ఉన్నారు. ఈసమాలోచనల్లో తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ వి ప్రకాశరెడ్డి, పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ దిలీప్‌కుమార్, గోదావరి డెల్టా సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కాకి శ్రీనివాసరావు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

గోదావరి డెల్టాక్రింద 3 లక్షల 50 వేల యకరాల్లో పూర్తిదాళవాపంట పండుతోంది. రెండోపంటకు అనగా దాళవాపు గోదావరిలో నీరు తిప్పుకునే ప్రధాన హక్కు వ్యక్తులకు సంబంధించిన కాలవలకు నీరు తగినంత అందక ఇంతవరకు 2 లక్షల 70 వేల యకరాలకే నీరు అందజేయబడుతోంది.

ప్రజా ప్రతినిధులతోను, అధికారులతోను సమాలోచనలు జరిగిన ఫలితముగా దాళవాపంట స్థిరీకరణ గూర్చి ఈ క్రింది సూత్రాలు పునః నిర్ధారణ అయినవి.

పర్జభూములకు ముందు దెబ్బతిన్న భూములు, ఉప్పెన కెరటము, సముద్ర

(4 వ పేజీ చూడుడు)



న్యూఢిల్లీ జాతీయ కాయకుడు శ్రీ ఎన్నెస్టో గనికా (ఎడమనుంచి రెండవవాడు) న్యూఢిల్లీలో పారిశ్రామిక వాడను జూలై 1 వ తేదీన సందర్శించారు. ఫిఖీలా పారిశ్రామిక వాడలో తయారయిన ఒక యంత్రాన్ని చూస్తున్నారు.

శ్రీ పి వి యన్ బోస్ పై ప్రధాని విమర్శలు

అపార్థాలు వచ్చినందుకు నెహ్రూ క్షమాపణ

కలకత్తా, జూలై 2: కలకత్తా పత్రికా ప్రతినిధుల సమావేశంలో కొనుసేసిన కొన్ని వ్యాఖ్యానాలు న్యాయమూర్తి శ్రీ పి వి యన్ బోస్‌ను, గాని లేక మరొక న్యాయమూర్తినిగాని అవమానించేవిగా ఉన్నాయని అపార్థాలు వచ్చినందుకు సంతాపం తెల్పుతూ ప్రధాని శ్రీ నెహ్రూ కలకత్తా న్యాయవాదుల గ్రంథాలయం క్లబ్ కార్యదర్శికి ఉత్తరం వ్రాశారు.

ఈ వ్యాఖ్యానాలను చాలా మామూలుధోరణిలో చేశారని, "ఇలాంటి వ్యాఖ్యానాలను కూడా చేయకుండా ఉండవలసిందని గ్రహించి జరిగినదానికి ఇప్పుడు సంతాపం చెందుతున్నాను" శ్రీ నెహ్రూ వివరించారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ పి వి యన్ బోస్ పై ప్రధాని చేసిన కొన్ని వ్యాఖ్యానాలను అసమ్మతి సూచిస్తూ కలకత్తా న్యాయవాదుల గ్రంథాలయం క్లబ్ ఇటీవల ఒక తీర్మానం చేసింది. క్లబ్ కార్యదర్శి ఈ తీర్మానపాఠాన్ని జూన్ 19 వ తేదీన శ్రీ నెహ్రూకు తెలియజేసారు. ఉత్తరం వ్రాశారు. ఈ ఉత్తరానికి ప్రధాని 28 వ తేదీన విగుచేంద్రంనుంచి సమాధానం వ్రాశారు.

శ్రీ నెహ్రూ వ్రాసిన సమాధానంలో ఇలా ఉంది: "కలకత్తా న్యాయవాదుల తీర్మానాన్ని జరిపుతున్నా మీరు వ్రాసిన ఉత్తరం అందింది. చేసుకేసిన కొన్ని వ్యాఖ్యానాలు శ్రీ వి యన్ బోస్‌ను గాని, మరొక న్యాయమూర్తినిగాని అవమానించేవిగా ఉన్నాయని అపార్థాలు వచ్చినందుకు విచారిస్తున్నాను. శ్రీ వి యన్ బోస్ అంటే నాకు ఎంతో గౌరవం. వారికి వ్యతిరేకంగా చెప్పాలని నా అభిప్రాయం కాదు. అయినప్పటికీ, నేను అలాంటి వ్యాఖ్యానాలను చేయకుండా ఉండవలసిందని గ్రహించి సంతాపం వెల్లడిస్తున్నాను."

సుకర్ణో ద్విముఖ పాత్ర

సైన్యాధిపతి పేర్కొని

జకర్తా, జూలై 1. అధ్యక్షుడు సుకర్ణో రాజ్యాధిపతిగానూ, ప్రభుత్వాధిపతిగానూ ఉభయ పాత్రలను నిర్వహిస్తారని, ఇండోనీషియా సైన్యాధిపతి నెట్టి సెంటో జనరల్ అబ్దుల్ హారిస్ నసూషన్ నేడు వెల్లడించారు.

రాజ్యాంగకర్తృత్వ ఇండోనీషియా అధ్యక్షుని హోదాలో, అమెరికా తాత్కాలిక అధ్యక్షుల హోదాలో సరిసమానమైనదని పాశ్చాత్య పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ నెట్టి సెంటో జనరల్ నసూషన్ వివరించారు.

ఇండోనీషియాలో పరివర్తిత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటంలో అధ్యక్షుని ప్రణాళికను, రాజ్యాంగబద్ధ, క్రిందటి నెలలో నిరాకరించి ఉంటే, రాజ్యాంగ విషయకమైన ఆయా ప్రతిపాదనను అతడు మరి నే వివిధ తీర్మానాల్లో కొన్ని తోసిపుచ్చుతూ తీర్పులు తీసుకుంటారని జనరల్ నసూషన్ చెప్పాడు.

రాష్ట్రపతి భవనంలో వనమహోత్సవం

న్యూఢిల్లీ, జూలై 1 రాష్ట్రపతి భవనంలో నేడు వనమహోత్సవం జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెండు మొక్కలు, ఆయన మనుమలు రెండు మొక్కలు నాటారు.

వనమహోత్సవాలు ప్రారంభమైన యీ వత్సరాల్లోను, రాష్ట్రపతిభవనంలోని విశాలప్రాంగణంలో దాదాపు 30 మొక్కలదాకా నాటి ఉన్నారు. ఇంతవరకు నాటినవన్నీ పండ్లమొక్కలే. వీటిలో చాలా భాగం నూనిడిచెట్లు ఉన్నాయి. వీటిలో కొన్ని అప్పుడే పండ్లు కాయటంగూడా ప్రారంభించాయి. నేటి ఈ ఉత్సవంలో రాష్ట్రపతి ముగ్గురూ మాట్లాడుతూ మానవజీవితంలో అందులోను ముఖ్యంగా గ్రామాల్లో చెట్లమొక్కల ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు.

కేరళ ప్రభుత్వంపై రాష్ట్రపతికి 5-న అభియోగపత్రం సమర్పణ

శ్రీ చాకో ప్రకటన: త్వరలో పోరాటం ముగియగలదని విశ్వాసం

ఎర్నాకుళం, జూలై 1 కేరళ కమ్యూనిస్టుప్రభుత్వంపై అభియోగపత్రాన్ని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం ఈ నెల 5వ తేదీన రాష్ట్రపతికి అందజేస్తుందని శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ పి టి చాకో చెప్పడంతారు ఈ పనిపై తాముగాని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ గాని ఢిల్లీకి వెళతారన్నారు.

ఈ అభియోగపత్రం నకలును కేరళగవర్నర్‌కు కూడా అదేరోజున అందజేసారని ఢిల్లీలోని కాంగ్రెస్‌వర్గాలద్వారా తెలిసింది ఈ ఛార్జిషీటును ప్రతిపక్షాలన్నీ కలిసి అందజేయవచ్చునని కూడా తెలుస్తోంది

దీన్ని రాష్ట్రపతికి అందజేసిన అనంతరమే కేరళ పరిస్థితిని అధికార పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం పరిశీలించే వీలున్నదని ఢిల్లీలోని కాంగ్రెస్‌వర్గాలవారు అంటున్నారు అయితే యీ అభియోగపత్రం ఆధారంగా రాష్ట్రపతి ఏవిధమైన చర్యతీసికొంటారో ఇప్పుడే చెప్పలేము కాని అయన తీసికోబోయే చర్య కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సూచించినట్లు కేరళలో ఎన్నికలు జరపడానికి లోబడేదిగా ఉంటుందని తెలుస్తోంది

'కేంద్రజోక్యానికి తరుణం వచ్చింది'

కేరళలో కేంద్రప్రభుత్వం జోక్యం చేసికొనడానికి తగినతరుణం వచ్చిందనే భావిస్తున్నానని, తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు తెలియజేసినట్లూ శ్రీ చాకో చెప్పారు

ఢిల్లీలోని పార్లమెంటరీబోర్డు సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ చాకో యీ విషయాలు చెప్పారు. కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన జరుగుతుండడంతో ప్రదేశ్ కాంగ్రెస్‌కు, పార్లమెంటరీబోర్డుకు నిశ్చితాభిప్రాయ సేకరణ లేదన్నారు అయితే పాఠశాలలపద్ద, బస్సులపద్ద పికెటింగ్‌ను కాంగ్రెస్ శాంతియుతంగా వ్యతిరేకిస్తోందన్నారు.

కేరళలో ప్రజలకష్టాలకు అంతూ అదూ కలదు వస్తోంది అయితే వాటిని కృతనిశ్చయంతో, శాంతియుతి అహింసా పద్ధతులతో పోరాటాన్ని జరపవలసి ఉంది కమ్యూనిస్టుపాలన ఇక ఎంతోదూరంలో లేదనేభావిస్తున్నాను" అన్నారాయన

విమర్శకులకు సమాధానం

రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక పర్యవసానానికి కాంగ్రెస్ సంసిద్ధం కావడాన్ని అన్ని విమర్శకు సమాధానం ఇస్తూ శ్రీ చాకో ఇలా అన్నారు "విరి వాదన కేవలం రాజ్యాంగంలోని నిబంధనల ఆధారంగానే జరుగుతోంది కాని వాని తత్వాన్ని వారు గ్రహించడం లేదు రాజ్యాంగం 172, 174 అంశాల ప్రకారం ఒక రాష్ట్రశాసనసభ బలాన్ని బట్టి అధికారులు అధికారులలో ఉండవలసిన అవసరంలేదు వ్యవధి పూర్తి కాకుండా దానిని రద్దుచేయవచ్చు అయితే ఏ పరిస్థితులలో దీనిని రద్దుచేయాలనే విషయాన్ని మాత్రం రాజ్యాంగంలో సమగ్రంగా పేర్కొనలేదు ఇందువల్ల మనం ప్రజాస్వామ్య సంప్రదాయాలను

(4 వ పేజీ చూడుడు)

వంతెనల ఖర్చు రాబట్టటానికి 'టోల్' వసూలు

రహదార్ల అభివృద్ధి సలహా సంఘం నిర్ణయం

హైదరాబాదు, జూలై 1 అయిదు లక్షలు వ్యయమైన ప్రతివంతెన ఖర్చు రాబట్టటానికి 'టోల్' పన్ను వసూలు చేయాలని రహదార్ల అభివృద్ధి సలహా సంఘంలో నిశ్చయించారు.

ఢిల్లీలో గతవారం జరిగిన ఈ సమావేశంలో బస్సులను జాతీయం చేయడానికి తృతీయ ప్రణాళిక అంతరంలోగా వ్యవధికావాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కోరాయి.

రవాణా సమాచార సంఘాలు ప్రసారంచేయడాన్ని ప్రోత్సహించాలని ఢిల్లీ తీర్మానించారు. అయితే బస్సులు ఉంటే ఒక లాభపాటికూడా మీగా పరిగణిస్తారు అన్ని రాష్ట్రాలలో మోటారు బళ్ళ పన్నులపట్టాలు ఏకరీతి సమాన పద్ధతులు వుండాలని నిశ్చయించారు

కిరోసిన్ కోటా అభివృద్ధికి తగు తర్యలు తీసుకోవాలని నిర్ణయించారు కొలత కొనుగోలుచేయడానికి అయిదు లక్షల రూపాయల ఖరీదుచేసే రెండు మట్టిత్రవ్వే యంత్రాలను కొన్నారు ఈ సమావేశానికి రాష్ట్రప్రభుత్వంతరఫున పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ కె వి. రఘవయ్య వారు హాజరయ్యారు.

కైరోకు హామర్‌షెల్డ్ ఆగమనం

ఇజ్రేలీ నరుకుల జప్పుపై నాసర్‌తో చర్చలు

కైరో, జూలై 1: ఇజ్రేలీ నరుకులు జేసుకొని సూయజ్ కాలువలో ప్రయాణం చేస్తున్న ఇజ్రాగేటాట్ అనే జెనిక్ కాకను సమితి అరబ్ రిపబ్లిక్ అధికారులు పోర్టు సయ్యద్ వద్ద నిలిపివేయటాన్ని గురించి, సమితి కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్, అరబ్ రిపబ్లిక్ ఉన్నతాధికారులతో చర్చలు ప్రారంభించారు సమితి కార్యదర్శి, క్రిందటిరాత్రి యిక్కడికి వచ్చారు

శ్రీ హామర్ షెల్డ్, నేటి ఉదయం, అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి డా॥ మహమ్మద్ ఫౌజీని కలుసుకొని మాట్లాడారు రాత్రికి అధ్యక్షుడు శ్రీ నాసర్‌తోకూడా సంప్రదింపులు జరుపుతారు

ఈ జెనిక్ కాకను పోర్టు సయ్యద్ వద్ద నిలపేసి ఆరుమాసాలైంది.

మీనంబాక్కంలో విమాన ప్రమాదం

మద్రాసు జూలై 1: ఇవ్వాళ్ళ ఉదయం ఇక్కడ విమాన శ్రయం సమీపంలో సంభవించిన విమాన ప్రమాదంలో వైమానిక శిక్షణ పొందుతున్న ఫ్లయింగ్ క్లబ్ శాలువారు వి కందస్వామి మరణించారు. 'టైగర్ మాత్' రకం ఈ విమానం పూర్తిగా తగులబడిపోయి వైమానికుడు కాలిపోయాడు. శ్రీ కందస్వామి పద్మయ్యప్ప కళాశాలలో బి. ఎస్ సి. ఆఖరు సంవత్సరం చదువుతున్నారు.

గవర్నర్లకు సలహా సంఘాలు

కరాచీ చర్చలలో నిర్ణయం

కరాచీ, జూలై 2: పశ్చిమ పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ గవర్నర్లకు సలహాలుఇచ్చేందుకుగాను, త్వరలో అధికారులతోను, అధికారులతోను సలహా సంఘాలను ఏర్పాటుచేస్తారు.

నిన్న ఈ రెండురాష్ట్రాల గవర్నర్లు, నేవీద్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ అధ్యక్షతను సమావేశమై, ఈ నిర్ణయానికివచ్చారు పాకిస్తాన్ ఆలోచిస్తున్న "కేంద్ర ప్రజాస్వామ్యం"లో ఇదొక ప్రత్యేకగా వర్ణించబడుతున్నది

ఈ సలహాసంఘాలకు పశ్చిమ పాకిస్తాన్ పంచాయతీలకు, పురపాలక సంఘాలనుంచి ఎన్నుకుంటారు అభివృద్ధికార్యక్రమాలలో పనిచేస్తున్న ఉద్యోగులకుకూడా వీటిల్లో ప్రాతినిధ్యం ఇస్తారు

ఏవూరు పంచాయతీ ఎన్నికలు వాయిదా

శాంతి భద్రతలకోసం రిజర్వు పోలీసు రవాణా

హైదరాబాదు, జూలై 2 రాయలసీమలోని కొన్ని ఏవూరులో గ్రామ పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వం పుత్తిత్వ చేశారు ఎన్నికలు జూన్ 29 తేదీన జరుగవలసి వుంది.

శాంతి భద్రతల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది ఇంతలో ఆ గ్రామానికి దిట్టమైన రిజర్వు పోలీసు దళమును పంపారు

జూన్ 3 వ తేదీన పంచాయతీ ఎన్నిక జరిగిందికాని కొన్ని సంఘటనల ఫలితంగా పోలింగ్ అర్ధాంతరంగా ఆగిపోయింది

బొంబాయి, జూలై 1: వేరుపెట్టిన మూడు కోటాలను 1959 ఆగస్టుదాకాను, వేరుపెట్టగల కోటాను 1959 సెప్టెంబరు చివరిదాకాను భారత ప్రభుత్వంవారు పెంచుతున్నారు.

3 వేల బావుల నిర్మాణానికి 23 లక్షలు మంజూరు

హైదరాబాదు జూలై 1: బావుల సబ్సిడీ పథకంక్రింద పేద్దవు నీటి సౌకర్యాలు కల్పించే నిమిత్తం 1959-60 లో మూడువేల బావుల నిర్మాణమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 22 5 లక్షలు మంజూరు చేసింది

బావికి రు 750 లకు మించకుండా నిర్మాణం ఖర్చులో సగం మొత్తం ఈ పథకంక్రింద సబ్సిడీగా అందిస్తుంది ఈ పథకం పనుపరించి ఈ మహాయోగం కొంతగా త్రవ్వే బావులకుమాత్రం చేకూరుతుంది మరమ్మతులకు సబ్సిడీ ఇవ్వరు

మొదట్లో ఈ సబ్సిడీని అప్పుగా ఇచ్చి బావి నిర్మాణం సంతృప్తికరంగా పూర్తిఅయినతరువాత విరాళముగా మారుతుంది.

గోదావరి వరద

బస్సు రవాణా అవిచ్ఛేద: తంతితీగెలు విచ్ఛేదం

భద్రాచలం, జూలై 2 గోదావరికి నేటి ఉదయంనుంచి వరద తగిలింది. గంటకు రెండుడుగులు చొప్పున మట్టం పెరుగుతున్నది నేటి మధ్యాహ్నానికి సముద్ర మట్టానికి 134 6 అడుగులు పైన వున్నది [illegible]

రేపాగా ఆగిపోయింది. వాగు వరదతో ఉన్నది

రాజమండ్రికి మోటారులాంచి ప్రయాణాలు ప్రారంభమైనాయి తంతి తీగెలు తెగిపోయాయి ప్రస్తుతం తంతి వార్తలు వైర్‌లెస్ ద్వారా రాజమండ్రి [illegible]

అస్సాం వరదబాధితులకు

మద్రాస్ గవర్నరు విరాళం

మద్రాస్, జూలై 2 మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాంమేధీ అస్సాం వరదబాధితుల సహాయ నిధికి మూడు వేలరూపాయల విరాళం పంపారు



JUBILEE RIMS
బలము కలవు, మన్నికలవు,
పీల్ & రిమ్ కం ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి
పెంబియం, మద్రాసు-11

SARADA PENS
సారదా పేనాలు.
OFFICE 243 MINT ST MADRAS 1

ఇనుబడుట లేదు

"మాటేటి హనుమంత శర్మకు : మీ కుటుంబంవారు నీకోసం కోరుకున్నారు వెంటనే బయలుదేరి రాగలవు"

మాటేటి లక్ష్మీనారాయణ
C/o N. Somalingam, 28-6-917
Shalibanda, Hyderabad

ది ఈస్ట్రన్ మినింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.
మద్రాసు/నాగపట్నం/ట్రైయిట్స్
కె కె. "స్టేట్ ఆఫ్ మద్రాస్"
అనివార్య కారణములవలన పై నౌక మద్రాసునుండి 8-7-59 రేపటి మూడు 6-7-59 న రేదీనమూ నాగపట్నంనుండి 7-7-59 న రేదీనమూ బయలుదేరును ఉదయం 9 గంటలనుండి మద్రాసు కార్గు స్వీయందు నౌకలో ప్రవేశించు జాతదనములు జరుపబడును. నౌక మధ్యాహ్నం 3 గంటలకు రేవు వదలి బయలుదేరును
ఏజెంట్లు:
కే వి. వి. షేక్ మహమద్ రావర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1
ఫోన్ నెం 4972
తంతి : "Eastshipco"

కావలెను
చిత్తరంజన్ ఎంటర్ ప్రైజెస్ (రిజిస్టర్డ్) వారి "విజయాస్ డైరెక్ట్ రిగ్", ఆంధ్ర, మద్రాసులో రు. 70+45 టి ఎ డి ఎ 5% తనుకు పైకావాలి ఫారంయాల్స్ కు కాల్స్ కావలె, హై క్రాకాడ్ కు రు. 2 M O పంపాలి.

కావలెను
యస్ యస్ యల్ సి పాస్ అయిన విద్యార్థులకుండి టీచర్ ట్రయినింగ్ అనుటకు దరఖాస్తులు కోరుబడుచున్నవి. 6-7-59 తేదీలోగా దరఖాస్తులు తోడ్రింది చిరునామాకు చేరవలెను
కరస్పాండెంటు,
సెంట్ ఆంథోని సీనియర్ టీచర్ ట్రయినింగ్ పాఠశాల, విజయనగరం
విశాఖ జిల్లా

టెండరు నోటీసు
పులిబందులుతాలూకా, పంతకోపూరు పంచాయితీకి 25 విధి లాంతర్లు 400 క్యాండిలు పవరు గల ప్రేషర్ మాంటిల్ పెట్రోమాక్సు లైట్లు 2 న్ను సప్లయి చేయుటకు 12-7-59 తేదీలోపల సీలు పెట్టిన పంపవలసినదిగా కోరడమైనది.
మిట్టా తిరుపతిరెడ్డి
ప్రెసిడెంటు

ప్రకటన
ఇందుమూలమున తెలియజేయునదేమనగా, హనుమాన్ జాగర్లమూడి ఏరియాలో నిర్వహింపబడుచున్న "శ్రీ కృష్ణ ప్రసాద్ కన్స్ట్రక్షన్" కంపెనీనుండి పదకు కంపెనీలో భాగస్థులైన శ్రీ నిమ్మగడ్డ సూర్యేంద్ర భగవత్ ప్రసాద్, శ్రీ నిమ్మగడ్డ వెంకటరత్నం, శ్రీ పత్తి రామకృష్ణ గారు కు పదకు కంపెనీనుండి 14-5-1959 నుండి తగ్గించడమైనది. పదకు రేదీనుండి, పైకంపెనీ పేరుతో వ్యవహరించుటకు వారికి ఎట్టి హక్కు లేదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. పదకు కంపెని పై రేదీనుండి శ్రీ రామకృష్ణ కన్స్ట్రక్షన్ కంపెని పేరుతో వ్యవహరింపబడును.
మేనేజింగ్ పార్టనర్
శ్రీ కృష్ణప్రసాద్ కన్స్ట్రక్షన్ కంపెని
గుంటూరు, గుంటూరుజిల్లా

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు
రైల్వే డిపార్టుమెంటువారిచే కడుపబడుచున్న కాకాహార భోజన - పల శాఖలకు యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు ఆహ్వానించుట కోరబడుచున్నవి.

కడుపు నెం	వస్తువు పేరు	కాకాహార భోజనాల పేరు	ఒక సంవత్సరం కంట్రాక్టు ప్రారంభమగు తేది
1.	పాలు, పన్న కాచిన నెయ్యి	నిడదవోలు	21-10-59
2.	పాలు	విజ్రనుంట	11-10-59
3.	పాలు	మాయవరం	15-10-59
4.	పాలు	తిరుచిరాపల్లి జంక్షన్	11-10-59
5.	పన్న కాచిన నెయ్యి	కొజవాడ	21-10-59

2 టెండర్లు నిర్ణయించిన ఫారములో పాఠాలు చేయవలెను పదకు టెండరు ఫారము 1 టికి రు 5/- వంతున (అయిదు రూపాయలు మాత్రం) త్వయతుగా లేక మనియార్డరు ద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పోస్టు బాక్స్, మద్రాసు-3 వారికి, సొమ్ము చెల్లించుటకుగల కారణములు స్పష్టపరుస్తూ, చెల్లించి పొందిన పదలాకా పాఠాలు చేసి యీ క్రింది పంతకంచాలు అధికారులుండి, పదకు ఫారములు పొందవచ్చును ఒక్కొక్క రూపాయకు చొప్పున టెండర్లు పంపవలెను. రెండు ఆపిగినచోట పాలకు, నెయ్యికి ఒక టెండరులో ఒకటిగానాగాని, వేరువేరుగానాగాని, కొటేషనులు యివ్వవలెను

3. టెండరు ఫారములు పూర్తిచేయుటకు నిలువగాడు తా ఫారములు 30-7-59 తేదీన మధ్యాహ్నం 3 Kolle తరువాతనుండి విక్రయింపబడును

4. ఒక్కొక్కదానికి చెరువేరుగా ఎన్నైనను సొమ్ము రు. 150 చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి కొళుగుగా లేక మనియార్డరు మూలంగా 6-8-59 తేది మ॥ 3 Kolleకు మించక చెల్లించవలెను.

5. టెండర్లు 12-8-59 తేది మ॥ 3 Kolle లోగా పాఠాలు చేయవలెను పదకు టెండర్లు వెంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఒరిజినల్ లో పంపవలెను ప్రాంతం రెఫరెన్సుగాని లేక కంట్రాక్టు జరుపకల పూర్వక్యమునకు ఋజువుగాని చూపవలెను

6. తక్కువ టెండరు అంగీకరించుటకుగాని, లేక యేయితర టెండరునైన అంగీకరించు క్యాన్సిలుగాని అడ్మినిస్ట్రేషన్ వారు వహించరు. మరియు యే టెండరు నైనను నిరాకరించుటకుగల కారణములు లేక యే ఒక టెండరునైన అంగీకరించుటకు గల కారణము కూడా తెలుపరు మరియు టెండర్లు భాగములుగా అంగీకరించుటకున్నూ, ఒక అయిటమును ఒకరికంటే యెక్కువమంది కంట్రాక్టర్లకు యిచ్చుటకు అధికారమున్నూ రిజర్వు చేసికొనియున్నారు.

కడాటపాలకు, పన్న కాచిన నెయ్యికి పైచెప్పిన ఆయా కాకాహారభోజనాలవద్ద సొమ్ము ప్రతిదినము చెల్లించబడును యేర్పాటు చేయబడును కాని యీ పద్ధతి మార్పు చేయబడవచ్చును.

మద్రాసు-3,
24-6-59 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

విజయవాడ మునిసిపాలిటీ
టెండరు నోటీసు
విజయవాడ మునిసిపల్ కమిషనర్ గారిచే యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు నిర్ణయించిన ఫారములో 16-7-59 తేదీ మ॥ 4 Kolleకు లేక అంతకు లోపుగా పాఠాలు చేసుకొనబడి, అదే దినము మ॥ 4-30 Kolleకు మునిసిపల్ ఆఫీసులో పాఠాలైన టెండర్లు కమిషనరుచే తెరువబడును. యే టెండరునైన అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని లేక కారణము తెలుపకే అన్ని టెండర్లను నిరాకరించుటకుగాని మునిసిపల్ కౌన్సిలుకు సర్వాధికారములు గలవు. టెండరు ఫారములు 15-7-59 తేది మ॥ 4 Kolleవరకు అయా టెండరు అయిటములకు ఎదురుగా తెలిపిన మొత్తమును మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును కంట్రాక్టు జాబితాలు మునిసిపల్ ఇంజనీరు గారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు దినములు, గంటలలో చూడవచ్చును.

కడుపు నెం.	పనిపేరు	ఎక్సిటేటు డిపాజిట్టు	టెండరు డిపాజిట్టు	టెండరు ఫారం వెల
		రు.	రు.	రు.
1	కొన్ని మంత్రం పక్కా డ్రెయిన్లను క్రమపద్ధతిలో నుంచుట	24000	350	350	2-00
2.	మూసేజ్ ఫారం మార్జిన్ లో కర్బిన్ రోడ్డు వేయుట, వాటి మెనుకు పెడేస్టలుటకగా రాళ్లను	10000	250	250	2-00
3.	కొన్నలోని పడమటి భాగమందలి పాఠశాలలను క్రమ స్థితిలో నుంచుట	2800	70	70	2-00
4.	ఇంటను ఆయిల్ పప్లయి		50		2 00

మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ, 27-6-59 } కె మోహనరావు,
మునిసిపల్ కమిషనరు.

ఆకాశవాణి

శనివారం, జూలై 4

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమము వివరణ 6-40 భక్తిరంజని 7 కె బా 7-15 విజయవాడ బులె 7-45 సంగీత శిక్షణ 8 అం బా 8-15 హిం బా 8-30 బాలానందం

మ॥12-30 కార్మిక కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-30 మీ పాటలు 1-50 కె బా 2 వరుసలిక్ 2-10 ఉ బా 2-30 పిల్లల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 3 వాతావరణ సూచన.

6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 వరవాణి 7 కె బా 7-15 భజన్ 7-30 మహాభారత పర్వం (విజయవాడనుండి రిలే) 7-40 ప్రవరకం (హిందీ) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 ఆంగ్ల ప్రవరకం 8-15 జి ఎస్, ఖాన్ పారంగి 8-30 లేడీస్ పార్టీ వారాహిని 8-40 వివిధ సంగీతం 8-45 సుగమ సంగీత్ 9 అం బ 9-15 ఉ బా 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42 02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బరె

(30 86 మీటర్లు)

మ॥ 12 30 ఎ బరె 2-10 వరుసలిక్ 2-20 ఎ బరె 3 వాతావరణ సూచన

(60 14 మీటర్లు)

సా॥ 6 ఎ బరె 6-15 గ్రామ కార్యక్రమము 7 కె బా. 7-15 గ్రామ కార్యక్రమము 7-30 ఎ బరె 7-40 లలిత సంగీతం 7-50 ఎ బరె 9-15 హాస్యబుల్లరి (విజయవాడ నుండి రిలే) 9-30 ఎ బరె 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతము 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7 00 కె బా 7-15 బలిజేపల్లి రామకృష్ణ 7 45 సంగీత శిక్షణ 8-00 అం బా 8-15 హిం బా

మ॥ 12-10 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి 1-50 కె బా

సా॥ 3-30 శ్రోతలు కోరిన పాటలు 3 45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 కె బా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత కార్యక్రమము (మద్రాసునుండి రిలే) 9 00 అం. బా 9 15 రాగప్రస్తారము వీణ 9-30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-50 శాస్త్రం వనజాసు ప్ర 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(319 1 మీటర్లు)

ఉ॥ 6-55 సుంకర గానం, 7-00 తుదిప్పాడిల్ కళ, 7-10 కార్యక్రమ వివరణ (తమిళము), 7-15 కె బా 7-30 ఎమ్ గణేశన్, 8-00 మధుర గీతం

మ॥ 1-00 పిల్లలకు (ఆంగ్లం), 1-30 గానసుధారి, 1-40 హిం బా 1-50 గీతమాలిక, 2-00 కె బా. 2-10 క్లారినెట్, 2-30 టి డి. జయలక్ష్మి 3-00 వాతావరణ సూచన

సా॥ 5-30 క్రికెట్ పోట్ల ఫలితాలు, 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళము), 6-15 గ్రామస్థులకు (తిరుచ్చి నుండి రిలే), 7-15 కె బా 7-30 వి శుశీల, 8-00 విజాయనగరం, 8 30 లేడీస్ రేడియో వారాహిని, 8-40 వాద్యసంగీతం, 8-45 ముఖవీణ, 9-00 సంగీతామృతం, 9-15 సుగమ సంగీత్, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211 8, 41 32. మీటర్లు)

ఉ॥ 6-55 ఎ బరె 7 కె బా 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ బరె 8 అం బా

(211 8, 31 28 మీటర్లు)

సా॥ 1 గీతమాలిక 1 30 అం బా 1-40 గాత్రసంగీతం 1-50 కె బా 2 లలిత సంగీతం 2-10 పిల్లల వినోద కార్యక్రమం (తమిళము).

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 అం బా 6-05 ఎ బరె 6-15 వేణువు 7 కె బా 7-15 సంగీతమాల 7-30 నాటిక (తమిళము) 8 ఎ బరె 8-30 మ యూర రంగేణుగోపాల అయ్యర్ 9 అం. బా 9 15 ఆంగ్ల ప్రవరకం 9-15 వాద్య సంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం 10-15 క్రికెట్ పోటీ ఫలితాలు 11 ప్రసార సమాప్తి

వెల్లటూరు పంచాయతీ అధ్యక్షుని మృతి

వెల్లటూరు, జూన్ 30 వెల్లటూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొల్లి సత్యనారాయణ కన్నుమూసినట్లు మరణించారు వయస్సు 40 సంవత్సరాలు వీరి మృతికి సంతాపంగా పంచాయతీ కార్యాలయం, ఉన్నత పాఠశాల, సీనియర్ బేసిక్ స్కూలు మూసివేసారు పంచాయతీపోర్టు అవసరం ఏమీ లేకపోయింది శ్రీ సత్యనారాయణ మృతికి సంతాపం ప్రకటించి పూజధూళి తీర్మానం చేశారు.

ప్రతి వేరుశనగ ధరలు

కర్నూలు మార్కెటు కమిటీ నివేదిక

ఆదోని, జూన్ 29 జూన్ 20 తేదీతో అంతమైన వారంలో కర్నూలు మార్కెటు కమిటీకి పరుకు రాక ధరలు ఎగుమతులు ఇల్లా ఉన్నాయి:

ఆదోని మార్కెటు

ప్రతి 892 పౌనుల అర పుట్టి మునగారి రు 120-145, ఫారం రు 187 142 లక్ష్మి 178-177,

లింట్ 892 పౌనుల అరపుట్టి ఫారం రు 860-868 లక్ష్మి రు 862-890,

ప్రతి విత్తులు (రూపాయకు) మునగారి 8 నుండి 8 7/16 పౌనులు, ఫారం 6½ పౌనులు, లక్ష్మి 6½ పౌనులు

వేరుశనగకాయ (28 పౌనుల మణుగు) గరి ప్రతి వేరుశనగ రు 7-86 నుంచి రు 7-96, కొరమాండల్ (స్పెషల్) రు 7-80 నుంచి రు 7-90

వేరుశనగ విత్తులు: (581 పౌనుల పుట్టి) రు 198 నుంచి రు 195 లు

పరుకరాక కపాస్ (గింజలప్రతి) 444 డోకరాలు, ప్రతి లింట్ 240 డోకరాలు; వేరుశనగకాయ 1640 బస్తాలు

ఎగుమతులు విడిప్రతి ఎఫ్ బి వేరుశ్శ 1468

మార్కెటు సూచన వారంలో పరుకు రాక తక్కువ ధరలు స్థిరంగా ఉన్నాయి

సంధ్యాల మార్కెటు

కపాస్ (1680 పౌనులపుట్టం) యస్ 14 రు 600-610, ఆర్ యస్ రు 500-510.

ప్రతి లింట్ (784 పౌనుల పుట్టి) యస్ 14 రు 850 రెండవ రకం.

ప్రతి విత్తులు (1300 పౌనులపుట్టి) యస్ 14 రు 198-195, ఆర్ యస్ రు 190-198

వేరుశనగకాయ (28 పౌనుల మణుగు) గరి ప్రతి వేరుశనగ 7-88 నుండి రు 7-60

వేరుశనగ విత్తులు (581 పౌనులపుట్టి) రు 190 లు 192.

పరుకరాక కపాస్-యస్. 14, 76 పుంట్లములు, ఆర్ యస్. 1 పుంట్లం. ప్రతి లింట్-యస్ 14 : 17 బోరెములు, డబ్ల్యు యస్ 18 బోరెములు, యల్ ఎఫ్ 48 బోరెములు.

ఎగుమతులు ప్రతి ఎఫ్-బి వేరుశ్శ 350 వేరుశ్శ

మార్కెటు సూచన: ప్రతి వేరుశనగ రాక చాలా తక్కువ ధరలు నిలబడివున్నాయి.

యమ్మిగనూరు మార్కెటు

వేరుశనగకాయ (28 పౌనుల మణుగు): కె జి రు 7-80 నుండి 7-87, బి యస్ టి రు 7-70 నుండి 7-81

పరుకరాక : వేరుశనగకాయ : 191 బస్తాలు

మార్కెటు సూచన పరుకరాక మామూలుగానే వుంది వేరుశనగకాయ ధరలు కొద్దిగ ఇటూ అటూ మారుతూ వున్నాయి

కర్నూలు మార్కెటు

వేరుశనగకాయ (28 పౌనుల మణుగు) గరి ప్రతి వేరుశనగ రు 5 75 టు 6-00 లు

వేరుశనగ విత్తులు (581 పౌనుల పుట్టి) రు 195 నుండి రు 200 లు.

పరుకరాక : వేరుశనగకాయ 540 బస్తాలు.

మార్కెటు సూచన: వేరుశనగకాయ రాక మామూలుగా వుండి వారంలో ధర పెరిగింది.

భీమవరంలో ధరలు

భీమవరం, జూన్ 26: భీమవరంలో ధాన్యం, బియ్యం ధరలు విపరీతంగా పెరిగినవి. శనివారం నుంచి వచ్చినవారు కొనుగోలు దార్లు చాలా ఎక్కువ ధర ఇవ్వజూపుతున్నారు మూడు రోజుల నుంచీ ఉప్పుడు బియ్యం ధరలుకూడా పెరిగినవి. ఇప్పుడు పెరిగినంత ఎక్కువగా ఇదివరకెన్నడూ ఇక్కడ ధరలు పెరగలేదని అంటున్నారు బాగల్ పప్పుయి అంత బాగా జరగడం లేదట పల్లార్లూ, కరికపన్నం ఉప్పుడు బియ్యం రు 45 నుంచి రు 47 దాకా అమ్ముతున్నారు. ప్రస్తుత ధరపరల వివరాలు:

పచ్చిబియ్యం

కరికపన్నాలు బస్తా	రు 48
అక్కుళ్ళు బస్తా	45
కృష్ణకోటకలు బస్తా	47
కి-చిలిపాంబాలు బస్తా	49
బంగారుతీగలు బస్తా	50

ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఇవి చాలా ఎక్కువ

ధాన్యం:

పల్లార్లు బస్తా	రు 39
కరికపన్నాలు బస్తా	80
అక్కుళ్ళు బస్తా	80
కృష్ణకోటకలు బస్తా	81-50
కి-చిలిపాంబాలు బస్తా	82-50
బంగారు తీగలు బస్తా	88-50

(స్వ వి)

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, జూన్ 28: తాడేపల్లిగూడెంలో ధాన్యం, బియ్యం ధరలు కొద్దీ విధంగా ఉన్నవి

స్థానికంగా ధరలు ధాన్యం 166పౌన్లు

అక్కుళ్ళు	రు 27-50
కృష్ణకోటకలు	రు 29 00
బాస్మతి	రు 30-00
బంగారు తీగలు	„ 31-50
పల్లార్లు	„ 25-75
కరికలు	27-75

స్థానికంగా బియ్యం ధరలు: 164పౌన్లు

అక్కుళ్ళు	రు. 42-75

ఎగుమతిధరలు: పచ్చిబియ్యం 164పౌన్లు

కృష్ణకోటకలు	రు 46 00
కరికలు	„ 46 25
బంగారుతీగలు	„ 49-00

ఉప్పుడు బియ్యం

అక్కుళ్ళు	రు. 47-00
పల్లార్లు	„ 45-50
కరికలు	„ 47-25

(స్వ వి)

హనుమాన్ జంక్షన్ మార్కెట్

హనుమాన్ జంక్షన్, జూన్ 27 ఇక్కడ బియ్యం, ధాన్యం ధరలు విపరీతంగా పెరిగినవి ఇంకా పెరుగుతున్నవి రేట్లు యీ క్రింది విధముగా నున్నవి. వర్షం కొరతగా మార్కెట్ కు పరుకు అంతి ఎక్కువగా రావటం లేదు

అక్కుళ్ళు ధాన్యం 166 పౌ॥ బస్తా రు 46-4-0 మొదటి రకం

అక్కుళ్ళు ధాన్యం 166 పౌ॥ బస్తా రు 26-0-0 రెండవ రకం

అక్కుళ్ళు బియ్యం 246 పౌ॥ బస్తా రు 61-0-0 మొదటిరకం

అక్కుళ్ళు బియ్యం 246 పౌ॥ బస్తా రు 60-0-0 రెండవ రకం

నూకలు 246 పౌ॥ బస్తా రు 480-0-0 మొదటి రకం

నూకలు 246 పౌ॥ బస్తా రు 41-0-0టు48-0-0

తవుడు 166 పౌ॥ బస్తా రు 14-0-0టు12-0-0

చిట్టు 113 పౌ॥ బస్తా రు 5-0-0

ఉప్పుడు రకములు

బాస్మతి ధాన్యం

అరెలు	166 పౌ॥ బస్తా రు 22-12 0
కరికెలు	166 పౌ॥ బస్తా రు 24-0 0
గొట్టెలు	116 పౌ॥ బస్తా రు 31-8-0
మొలకొలకులు	116 పౌ॥ బస్తా రు 26-8-0
కరువు అక్కుళ్ళు	116 పౌ॥ బస్తా రు 24-8-0
బంగారుతీగలు	116 పౌ॥ బస్తా రు 82-8-0
అక్కుళ్ళు	116 పౌ॥ బస్తా 25-0-0

ఉప్పుడుబియ్యం

చిన్న బస్తా

అరెలు	రు 39-8-0
కరికెలు	40-8-0
గొట్టెలు	40-6-0
మొలకొలకులు	41-8-0
బంగారుతీగలు	47-0-0
అక్కుళ్ళు	44-8-0
ఉప్పుడుచిట్టు	4-8-0
తవుడు	6-4-0

ఉప్పుడు రకములకు మార్కెట్ లో గిరాకీ వున్నది.

మార్కెట్ ధరలు.

హైదరాబాదు

హైదరాబాగు, జూలై 2: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉద్యోగ మండి, హైదరాబాగు)

1 పన్న బియ్యం పౌ	75/84, కొ 65/75
2 దొడ్డు బియ్యం	60/61
3 అక్కుళ్ళు బియ్యం	68 50/64 50
4 19 సంబరు బియ్యం	62.00/64 50
5 గొట్టెబియ్యం	
11 పెల్లకొన్నలు	45 00/46 00
12 దపాతిజొన్నలు	
13 పట్టుజొన్నలు	
14 పసుపు	72/89
15 కందులు	60 50/68
16 ఎర్రకందులు చిన్నవి	58 50/58
17 పెసలు	55/68
18 మినుములు	
20 శనగలు	46 00/47
21 ఉలవలు	39/40
22 బెల్లము	68/66
23 మిర్చి	190/265
24 చింతపండు	142/160
25 ఉల్లిగడ్డి	18/20
26 గోధుమలు	80/92
27 ఎఱ్ఱగోధుమలు	
28 తెల్ల గోధుమలు	
29 పసుపులు	57/58
30 నువ్వులు	100/115
31 ఇలాచిపలుకు చిన్నది	69
32 ఇలాచిపలుకు పెద్దది	102/108
33 ఆముదాలు	64/66
34 వత్తిగింజలు	40/41 50
35 నూనె 12 శేర్లు	18 12
36 పెద్దకందిపప్పు	88/92
37 చిన్నకందిపప్పు	83/87
38 పెసరపప్పు	75/77
39 పెసరపప్పు	84/87
40 శనగపప్పు	57/58
41 పీరలశనగపప్పు	74/78
42 అంకపప్పు	65 50/66
43 పనిదారాలు	144 87/168 75
44 ఇలాచికాయ	67 50/70

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాగు, జూలై 2: శ్రీ మదు ద్రాల కాళుపులుగారు దండ్రయ్య, వెండి బంగారం కర్తపులు, సిద్దియా బజారు, హైదరాబాదు ఫోన్ నెంబరు 4890

1 బంగారం	119-00
2 ఆభరణపిపులు	119-50
3. వెండి	79-00
4. వెండి 100తులాలు	198-00
5 పట్టుకడ్డీలు	1-15-0

అమలాపురంలో బాలికోన్నత పాఠశాల

ప్రభుత్వానికి పౌరసభ విజ్ఞప్తి

అమలాపురం, జూన్ 29 అమలాపురంలో బాలికల ఉన్నత పాఠశాలను వెంటనే యేర్పాటు చేయవలసినదిగా తూలై 21 న జరిగిన సభలో ప్రభుత్వానికి పౌరులు విజ్ఞప్తి చేశారు శాసన సభ్యుడు శ్రీ పడిపల్లి రామభద్రరాజా అధ్యక్షత వహించారు

అమలాపురం పౌరులవద్ద వసూలు చేసిన విద్యపన్నులో కొంత అదనంగా జిల్లాబోర్డు వద్ద ఊరికే పడి ఉంటున్నది ఇప్పుడు ఏర్పాటు చేయదలచిన బాలికల ఉన్నత పాఠశాలకు ఆ సొమ్ము ఇవ్వవలసినదిగా తీర్పు గోదావరిజిల్లా బోర్డు ప్రత్యేకాధికారికి తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. ఈ తీర్మానం విషయంలో తక్కు కృషి చేసినందుకు శ్రీ రామభద్రరాజా అధ్యక్షుడు గా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు

తణుకు ఎన్టీఆర్ పాఠశాలలో ఏడవపాఠం

తణుకు, జూన్ 27 : జవ్వాదీపు తణుకు బహుజన్నాధిక పాఠశాలలో ఏడవ పాఠానికి శ్రీ ముళ్ళపూడి వారి కృష్ణేంద్ర ప్రసాద్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు అధ్యక్షత వహించారు

శ్రీ ఇంగువ సీతారాములు ప్రార్థన చేశారు శ్రీ పిల్లలమర్రి మార్కండేయ శాస్త్రి, శ్రీ వేగుల సూర్యనారాయణ శర్మ, పందరశాస్త్రులు పదివాడ మంత్రి శ్రీ (గంధి వెంకటరెడ్డినాయుడు జిల్లా బోర్డు ప్రత్యేకోద్యోగిగా పనిచేసి పేరొందిన శ్రీ కలిదిండి సుబ్బరాజు ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు ప్రధాన పౌరాధ్యాయుడు శ్రీ కర్రి పుల్లయ్యనాయుడు నివేదిక సమర్పించారు శ్రీ సుబ్బరాజు తణుకు జరిగిన సభ్యులకు కృతజ్ఞత తెలిపారు విద్యావిధానంపై శ్రీమతి కె సుబ్రహ్మణ్యేశ్వరి, శ్రీమతి చోడిగం అన్నపూర్ణ ప్రసంగించారు

పొన్నూరు ప్రాంత గ్రాంటు పాఠశాలలు

పొన్నూరు, జూన్ 29 గ్రాంటు పాఠశాలలను ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకొనే పథకం నిలకడలను పోనుపూరం ఇక్కడ జరిగిన సభలో గుంటూరుజిల్లా ప్రత్యేక విద్యాశాఖాధికారి శ్రీ వి జగన్నాథరావు చెప్పారు

స్థానిక పాఠశాలల ఇన్స్పెక్టరు శ్రీ అప్పారావు స్వాగతం చెప్పారు ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు గురించి శ్రీ అనుదారావు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వానికి తెలియజేసి వివరణ తెప్పిస్తానని విద్యాశాఖాధికారి చెప్పారు 60 సంవత్సరాలవయస్సు వచ్చే వారు ఉద్యోగంచేసే ప్రాథమిక హెడ్డు ఉపాధ్యాయులకు ఉన్నది ప్రభుత్వ నిర్వహణలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు 55 సంవత్సరాల వయస్సు రాగానే ఉద్యోగ విరమణ చేయవలసి ఉంటుంది ఈ సంగతే శ్రీ అనుదారావు అడిగారు (స్వ వి)

యలమంచిలి, జూన్ 30 వచ్చే నెలలో ఇక్కడ జరుగనున్న రాష్ట్ర గ్రామోద్యోగుల సదస్సు కార్యక్రమాన్ని ప్రారంభం చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు సంఘ కార్యదర్శి శ్రీ కోరుమిల్లి పరభద్రరావు తెలియజేస్తున్నారు

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, జూలై 2:

పసరసు (చిల్లరధర)	రు. 80-0-0
పెట్లా బంగారం తులం	128-8-0
ఊరా బంగారం	రు. 121-0-0
వెండిదెమ్మలు (100తు)	199 8-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	885

చక్కెర

(3 కం)

పారిస్ 'ఎస్'	114
కలకత్తా	117 81

వేరుశనగ నూనె

(500 పౌనుల బాటిల 1 కి)

కుడ్డాలు గిడ్డింగిపట్టి చిల్లరగా	
ఎస్ ఎల్ 8% యస్ యస్ ఎ రెడీ	రూ. 879
(బాటిల 1 కి రూ 38 ఎక్సైజు పన్ను అమ్మకాలపన్నుతో పాటు)	

వేరుశనగపప్పు

(581 పౌనుల బాటిల 1-కి)

(ఎండకొలుపు వేరుశనగపంట)

కుమారియల్	రు. 200
రోజ్జు	రు. 195

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

స్వీలన్ యం యస్	రూ 40 00
ఆరోక్	రూ 89 00
రాజా	రూ 89 00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూలై 1: అక్టోబరు కాయిదా ధరలు ఈవిధ ఇలాఉన్నవి:

ప్రారంభ ధర	82 80
ముగింపు ధర	82 28

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 2:

వెండి రెడీ	రు. 195 12-0
బంగారం రెడీ	రు 120 10-0
[illegible]	రు. 70-0-0

వరంగల్ లో కొత్త సినిమాహాలు

కుమారి జమున చే ప్రారంభోత్సవం

వరంగల్, జూన్ 28 "థియేటర్లలో సినిమా ప్రేక్షకులకు తగిన సౌకర్యాలు కల్పించడంపట్ల యజమానులు శ్రద్ధ వహించాలని" శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ ను ప్రారంభిస్తూ ప్రసిద్ధ తెలుగు తారకుమారి నిష్పాక్షత జమున ఒక విజ్ఞప్తి చేశారు సభికు రాష్ట్ర అంతరంగిక శాఖా మంత్రి శ్రీ నుండేనుల నరసింగరావు అధ్యక్షత వహించారు.

సినిమాహాలు యాజమాన్యము శ్రీయుతులు సత్యనారాయణమూర్తి, కృష్ణమూర్తి, మేనేజరు రంగారావు తదితరులు శ్రీ నరసింగరావుగారికి, కుమారి జమునకు, వచ్చిన అతిథులకు స్వాగ

యంత్రాలలో కన్నా ఆహారంలో ముందు స్వయం సమృద్ధి ముఖ్యం

తృతీయ ప్రణాళిక కార్యక్రమం: రిజర్వు బ్యాంక్ సలహాదారు సూచన

బొంబాయి, జూన్ 30 పెట్టుబడి కారీ రంగానికి సంబంధించినంతవరకు మూడవ ప్రణాళికకు రూపకల్పన పెట్టుబడి పెట్టాలన్న లక్ష్యం, అదనపు పొదుపుగా ఉండాలని, రిజర్వు బ్యాంకు ప్రధాన సలహాదారు డాక్టరు బి కె మదన్ సూచించారు.

మూడవ ప్రణాళికకు యింత పెట్టుబడి అవసరమని స్వయంగా అంచనా వేసి చెప్పటం తనకు యిష్టం లేదనీ, అయినప్పటికీ ఒకటి రెండు సూచనలు చేస్తానని విరజాన్నారు 10 వేల కోట్ల ప్రణాళికను అందుబాటులోకి తీసుకొని రావటానికి యేయే సూచనలు ఉపకరించగలవన్నదు సూచనా డాక్టర్ మదన్ చెప్పారు.

'మూడవ ప్రణాళిక కీలకం' అనే అంశాన్ని గురించి బొంబాయి రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ రిజర్వు బ్యాంకు సలహాదారు యింకా యిలా అన్నారు. రెండవ ప్రణాళికను రూపొందించే సమయంలో పెట్టుబడి కారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని అంచనా వేయటం జరిగింది. ఇప్పుడు కనిపిస్తున్న మూడవ ప్రణాళికలను బట్టి, యిది కారీ రంగానికి 2400 కోట్లు పెట్టుబడి అవసరమే నిర్ణయించారు రెండవ ప్రణాళికలో ఎగుమతులకి యిలా పెట్టుబడి, కనీసం, ఎక్కువ పెట్టకుండా యింకా ఎక్కువ అనే చేయటం పరిగణ అవసరం ఉంది. ప్రణాళిక స్వయాపాన్ని పరిశీలించి మీద ఆహారంలోనూ యిటువంటి పెట్టుబడి పెట్టగలిగితే స్వయంసమృద్ధి సాధించగలం. ముందు కోరుకున్నారు యంత్రాలను తయారుచేసే భారీ యంత్రాల నిర్మాణాన్ని కూడా యిందులో తలపెట్టారు

ఇప్పుడిక యీ రెండులక్ష్యాలను పోటీ అరంభం అవుతుంది ప్రాధాన్యం విషయంగూడా వస్తుంది అయితే నేను నిస్సందేహంగా ఒక విషయం చెప్పదలుచుకున్నాను యంత్రాల్లో స్వయం సమృద్ధి సాధించేముందు, ఆహారంలో స్వయంపోషకం కావాలని మనము కోరుకోవాలి

యంత్రాల్లో స్వయంసమృద్ధి సాధించటం అనేది చాలా కష్టసాధ్యమైన విషయం. ఎంతో ధనం వెచ్చిస్తేగాని అది సాధించలేము. కాగా అభివృద్ధి సాధించిన పారిశ్రామిక కేంద్రాలకు, భారత దేశానికి మధ్య అంతరం యింకా క్రమంగా పెరిగిపోతున్నది ఈ దేశాలు యంత్రాలతయారీలో ఎక్కువ పెట్టుబడి పెడుతున్నందువల్ల పెటుబడిని నిలవచేయటంలో గూడా కాగా నుంటున్నందువల్ల వీటినుంచి రకరకాల యంత్రాలను దిగుమతి చేసుకోవటంలో పొగుపుగా ఉండాలి.

అయితే మూడవ ప్రణాళికలో యంత్రాల దిగుమతియారుచేసే భారీపరిశ్రమల అభివృద్ధికి యిది వర్తించదు కాని యీ విషయంలో స్వయంసమృద్ధి సాధించటం మూడవ ప్రణాళికలో ప్రధానంగానీ, లేదా సాధించదగిన లక్ష్యంగానీ కాదు"

మూడవ ప్రణాళికకు జరిగిన సాధన పంపతి సేకరణను గురించి మాట్లాడుతూ, తర్కంలో పడిపోకుండా శ్రద్ధ వహించటం ముఖ్యమన్నారు. ఇంకా పెద్దప్రణాళిక కావాలనీ, పన్నులుమాత్రం తగ్గాలనీ, లోటుదారీ ద్రవ్య విధానంగూడా ఎక్కువగా పనికి రాదనీ యిట్లా రకరకాల వాదాలు వినిపిస్తే బయలుదేరుతాయని డాక్టర్ మదన్ హెచ్చరించారు

ముఖ్యంగా వ్యవసాయ రంగంలో విధిస్తున్న పన్నులు ఎంతో తక్కువగా ఉన్నాయి. వీటినిబాగా హెచ్చించటానికి ఒక మార్గం కనిపెడితే తప్ప, మిగతా అభివృద్ధి వ్యవస్థ వృద్ధితో దీటుగా ప్రణాళికకు న్యాయమైన ఒక పెట్టుబడి విధానాన్ని రూపొందించటం కష్టసాధ్యం అవుతుంది

ప్రభుత్వ వ్యాపార సంస్థల ధరల విధానంలో మార్పులరగాలని మొత్తం మీద చాలామంది యిప్పుడు కోరుతున్నారు. ఇది హర్షించదగిన విషయము" అని రిజర్వుబ్యాంకు సలహాదారు తెలియజేశారు.

కుటుంబ నియంత్రణ పై వ్యాసాల పోటీల ఫలితం

హైదరాబాదు, జూన్ 24: ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం 1959 జనవరి నెలలో కుటుంబ నియంత్రణ వారోత్సవం జరిపింది ఆ సందర్భంలో నిర్వహించిన అనేక పోటీలలో ఉయగు, ఇంగ్లీషు తెలుగు, లో వ్యాసరచన పోటీలు కూడా కలవు కుటుంబ నియంత్రణపై యీ క్రింది వారు వ్రాసిన వ్యాసాలు ఉత్తమమైన విగా నిర్ణయించబడినవి

అని: 1 శ్రీ ముల్లాది శ్రీ రామమూర్తి, కేరాఫ్ డి వి ఎస్ శాస్త్రి, అడ్వొకేట్ కాపట్లగుంటూరు (ఇంగ్లీషు)

2, జి త్రిపురసేని వెంకటేశ్వరరావు, కనిరాజ్ నర్సింగ్ హోం, నుడివాడ, (తెలుగు) హిందీలో వచ్చిన ఒకటి వ్యాసం తప్పుసాయిలో నేరు పొరపాటు కలవ కానికి ఏబహుమతి ఇవ్వలేదు.

'అన్నసత్రం ధర్మాదాయం క్రిందకు రాదు'

ప్రభుత్వ ఉత్తర్వుపై హైకోర్టులో రిట్ దరఖాస్తు

హైదరాబాదు, జూన్ 27: 'అన్నసత్రం' అనిమాత్రం వుంటే అది ధర్మాదాయాల చట్టం క్రిందకు వస్తుందా? లేక దాని హిందువులకు అన్నం పెట్టే అన్నసత్రం అని స్పష్టం చేయటం అవసరమా?

కాసేపు సంబంధమైన కొత్తి అంశం గాని కొత్త సందేహంగాని తమ దృష్టికి రానప్పుడు ప్రభుత్వం తీసుకంటే తొందరపాటు పునర్విమర్శ బాధకారియై అంతకు పూర్వం తన పుర్వోత్తరులు జారీ చేసిన పుత్తర్వులను రద్దు చేసుకుంటుంది

ఈ రెండు ప్రశ్నలు శ్రీకాకుళం జిల్లా గుత్తావల్లి అన్నసత్రానికి సంబంధించి జారీ చేసిన రిట్ ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి పరిశీలనకు వచ్చాయి.

జస్టిస్ బి జనార్దన్ రెడ్డి రిట్ దరఖాస్తును స్వీకరించి ఇంగుకు సంబంధించిన రికార్డుల కోసం ఉత్తర్వు చేశారు

"అన్నసత్రము" చట్టం క్రింద హిందూమత ధర్మాదాయం క్రిందకు రాదనీ ఈ సంవత్సరం మే 16 న తేదీన ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వును రద్దు చేయించ వలసినదిగ అర్జీదారుడు శ్రీ నరపాల సభ్యానీ అప్పారావు న్యాయస్థానాన్ని అర్థించారు

ఈ అన్నసత్రమును 1887 లో పనపాల యజ్ఞరాయుడు అనేవారు గుత్తావల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు సత్రం నిర్వహణకు కొంత భూమిని, ధర్మకర్తలను యేర్పాటు చేసారు దిల్లు వారు ధర్మాదాయాల ప్రత్యేక ఉద్యోగి విచారించి ధర్మాదాయం గుర్తించి నియోగం అవుతున్నట్లు తేల్చారు 1956 లో ప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 6 (4) నను సరించి ధర్మాదాయంగా నిర్ణయించే నిమిత్తం ఆక్షేపణలు తెలుపుకొనుటకు ఒక ప్రకటన చేశారు చట్టం క్రింద జరుగవలసిన తంతు అంతా అయిన తరువాత ప్రభుత్వ అన్నసత్రమునకు ధర్మాదాయాల చట్ట నిబంధనలను వర్తింప జేయాలని నిర్ణయించారు

రిట్ దరఖాస్తులో ప్రతివాదిగ వుంటూ, అస్తిని అనుభవిస్తున్న శ్రీ ఎస్ రామచంద్రరావు ప్రభుత్వానికి పునర్విమర్శకు అర్జీ పెట్టుకున్నారు

పునర్విమర్శన దరఖాస్తుమీద పుత్తర్వులు ఇస్తూ ప్రభుత్వం అన్నసత్రం నిర్వహణలో లోపాలు లేవనటానికి వీలు లేదని అయితే ఈ గుత్తావల్లి అన్నసత్రం హిందువులు, క్రైస్తవులకోసం మాత్రం ఏర్పడినట్లు దస్తావేజుల ద్వారా లేనందున ఈ సంస్థను చట్టం క్రింద ధర్మాదాయంగా ఎంచటం కష్టంగా వుందని అన్నారు

'ఎదాబృత్తి' అంటే ఏమిటో అన్నసత్రం అనే మాటకు కూడా అదే అర్థం అని తుగగయు గాలుగ పేదలకు, బ్రాహ్మణులకు భోజనం పెట్టటం సత్రం ఉద్దేశ్యమనికూడా అర్జీ దారుడు వాదించగా విల్సన్ శబ్దకోశం ప్రకారం ఇది తప్పనుంచా ధర్మాదాయం క్రిందకు వస్తుందనీ 1857 లో అప్పట పరిస్థితులను బట్టి దానికు అంతకంటే అన్యమైన విషయం మనస్సులో వుంటటానికి వీలు లేదనీ కూడా వాదించారు.

ఏలోపం కనబడినప్పుడు ఒకసారి చేసిన ప్రకటనను మార్చే అధికారం ప్రభుత్వానికి లేదనికూడా అర్జీదారుడు న్యాయమూర్తికి తెలుపుకున్నారు

దరఖాస్తుదారుని తరపున డి వి రెడ్డి పంతులు, సి శ్రీరామశాస్త్రి గార్లు వాదించారు

రిక్షాలోని వ్యవసాయ పనిముట్లు చోరి

ఇద్దరి 'బాబుల' అరెస్టు

హైదరాబాదు, జూన్ 28 సైకిలు రిక్షాలో తీసుకొని వస్తున్న వ్యవసాయపరికరాలను దొంగించిన నేరానికి నగర పోలీసులు 'బొంబాయి బాబు' 'చెంగుమోగు బాబు' అనే ఇద్దర్ని కస్టడీలోకి తీసుకున్నారు

నల్లకుంట్లలోని సుంకేశ్వరి ఉద్యోగి శ్రీ పురుషోత్తం ఒక సైకిలు రిక్షాలో రు 800 ల విలువచేసే వ్యవసాయ పనిముట్లను పెట్టి జనకాల పనుతున్నాడు రిక్షా ప్రాగాటూలున్ కార్పరేషన్ పరిసరాలలోనే తన ఇద్దరు రిక్షావాడిని ఆపి రిక్షా కడతానా అని అడిగాగా, వీలులేదని వాడు చెప్పగా రిక్షావానితో పోట్లాట పెట్టుకొని ఆ గందరగోళంలో తన సామానులను తీసుకొని పోయించారు పోలీసులు వీరిద్దరిని అరెస్టుచేసి సామానులను స్వాధీనం చేసుకున్నారు.

కార్మికసమస్యలు

హైదరాబాదు, జూన్ 28: పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ కె వి నరసింగరావు గతిసెషన్ సమ్మెజరిగినప్పుడు ఇచ్చిన హామీని పురస్కరించుకుని 21-వ తేదీన కార్మికుల కోర్కెలు గూర్చి చర్చలు జరిగాయి ఎబ్లిక్ వర్క్స్ మంత్రి, స్పెషల్ చీఫ్ ఇంజనీరు, లేబర్ కమిషనర్ చర్చలలో పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి రాజారావు, ఉపాధ్యక్షుడు శ్రీ డి రామారెడ్డి సంయుక్త కార్యదర్శి కె వెంకటేశ్వర్లు రావు, మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం గోవిందాచారి కూడా సంప్రదింపులలో వున్నారు.

కార్మిక తీర్పుల అమలు ప్రత్యేకోద్యోగి

హైదరాబాదు, జూన్ 29 కార్మిక తీర్పులు ఎంతవరకు అమలు జరిగింది పరిశీలించుటకు, అమలు జరిపించుటకు కార్మిక అసిస్టెంటు కమిషనరు శ్రీ కె వి రెడ్డిని ప్రత్యేకోద్యోగిగా నియమించారు శ్రీ రెడ్డి ప్రాంతీయ ప్రావిడెంటు ఫండ్ కమిషనర్ గా కూడా పనిచేస్తారు

వార్తాపత్రికల గుమస్తాల సంఘం

హైదరాబాదు, జూన్ 28 వార్తాపత్రికలలో పనిచేసే గుమాస్తాలకు కనీస వేతనాలను నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వార్తాపత్రికల గుమాస్తాల సంఘం వార్షిక సమావేశం ఒక తీర్మానం చేశారు

మాపుగుమాస్తాల చట్ట నిబంధనలు నిమ్నవర్గ అమలు జరిగేటట్లు కార్మిక ఉద్యోగులను అదేశించాలనికూడా ప్రభుత్వాన్ని కోరారు

ఓపు పెప్లానింగ్ పథకాల రచనకు గడువు

హైదరాబాదు, జూన్ 29: ఓపుస్ పానింగ్ పథకాల రచనకు అమలు పరం భీమవరం, చిత్తూరు, ఒంగోలు పురపాలక సంఘాలకు ప్రభుత్వం 1960 మార్చి 31 వరకు వ్యవధి ఇచ్చారు

విశాఖపట్నం జిల్లా కొత్తవలస పంచాయతీకి ధనిక నిర్మాణ నిబంధనలు వర్తించేశారు.

భారత విద్యాశాఖ సలహాదారు శ్రీ కె జి సైదీన్, జూన్ 29 న ఢిల్లీలో రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శుల విద్యావిషయిక కార్యాచరణ వర్గాల సమిష్టి సమావేశంలో ప్రసంగిస్తారు. విద్యాభివృద్ధికై తృతీయ ప్రణాళిక రచనకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించేనిమిత్తం ఈ సమావేశం ఏర్పాటైంది

హరిజన్ హాస్టళ్ల యాజమాన్యం

విద్యామంత్రి ప్రకటన

హైదరాబాదు, జూన్ 30: సరిగా నిర్వహణ జరుగని హరిజన్ హాస్టళ్లు, వెనుకబడిన తరగతుల వారి హాస్టళ్ల యాజమాన్యమును మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది కొన్ని హాస్టళ్ల యాజమాన్యమును స్వీకరించుటకు పోటీలకు కారణం విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగుల దాక్షిణ్యానికి వదలకూడదనీ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ప్రభుత్వం నిర్వహించినట్లయితే మాత్రమే సాధ్యమవుతుందనీ ఆశించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని విద్యామంత్రి చెప్పారు

అత్యుత్తమైన యాజమాన్యంగల హాస్టళ్లు 40 లేక 45 వరకు వున్నాయని మంత్రి అన్నారు

తెలంగాణాలో బంజారాల స్థితి

అభివృద్ధికి ప్రగతి సంఘం సూచనలు

హైదరాబాదు, జూన్ 28: బంజారా ప్రాంతాలలో నివసించే కొండజాతులకు భూమి లేని వారికి భూములు ఇప్పించాలని, పాఠశాలలను పెట్టాలని, వ్యవసాయ పరికరాలు సరఫరా చేయాలని ఈ నెల 15 న తేదీన రంగంపేటలో జరిగిన బంజారా సమాజ్ ప్రగతి సంఘం ప్రథమ వార్షిక సమావేశంలో కోరారు సమావేశానికి దాదాపు రెండు వేలమంది బంజారాలు, తితిరులు హాజరయ్యారు

శ్రీ డి యాదవరావు ప్రారంభించిన సమావేశమునకు సంఘం అధ్యక్షుడు శ్రీ జి హరిశ్చంద్ర రథోడ్ అధ్యక్షత వహించారు వీరుభియులు కూడా తెలంగాణాలో బంజారాల స్థితి గుర్చరంగా వుందని చెప్పారు. ప్రజల, ప్రభుత్వ సహకారం లేనిదే బంజారాల సమస్యలు పరిష్కారం కావని శ్రీ రథోడ్ అన్నారు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి స్వామి శ్రీ హెచ్ రాంసింగ్ కూడా మాట్లాడారు సంఘ నిర్వాహకుల ఎన్నికలు, కరీంనగర్, నిజామాబాగు జిల్లా సంఘాల ఏర్పాటు కూడా జరిగింది

సితానగరం పి. డబ్ల్యు. డి. కార్మిక సమస్యలు

హైదరాబాగు, జూన్ 29: పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ కె వి నరసింగరావు గతిసెషన్ సమ్మెజరిగినప్పుడు ఇచ్చిన హామీని పురస్కరించుకుని 21-వ తేదీన కార్మికుల కోర్కెలు గూర్చి చర్చలు జరిగాయి ఎబ్లిక్ వర్క్స్ మంత్రి, స్పెషల్ చీఫ్ ఇంజనీరు, లేబర్ కమిషనర్ చర్చలలో పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి రాజారావు, ఉపాధ్యక్షుడు శ్రీ డి రామారెడ్డి సంయుక్త కార్యదర్శి కె వెంకటేశ్వర్లు రావు, మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం గోవిందాచారి కూడా సంప్రదింపులలో వున్నారు.

తెలంగాణా గ్రామోద్యోగుల సంఘం

నూతన కార్యనిర్వాహక వర్గం సభ్యులు

హైదరాబాగు, జూన్ 25: తెలంగాణా గ్రామోద్యోగుల సంఘం ఈ క్రిందివారిని వచ్చేఎంపికల్సానికి కేంద్ర సంఘ కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

(శ్రీ హెచ్ రామకిషన్ రావు (అధ్యక్షుడు), శ్రీ ఎస్ శ్రీనివాసరావు (ఉపాధ్యక్షుడు), శ్రీ పి లక్ష్మీనరసింహారావు (ప్రధాన కార్యదర్శి), డి రామచంద్రరావు (ఉపాధ్యక్షుడు) శ్రీ బాలకిషన్ రావు (సంయుక్త కార్యదర్శి); కె లక్ష్మారెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ చిలకోడి లక్ష్మణరావు (కోశాధికారి); కార్యవర్గ సభ్యులు: లక్ష్మీకాంతరావు (పరిగి); రామచంద్ర రావు పేకాంతే (అసిఫాబాదు), తిరుమలరావు దేశపాండే (నిర్మల్) వీరారెడ్డి (కరీంనగర్) కె జగన్నాథరావు (కొలనుపాక) కె జి జి రావు (రామన్నపేట) వెంకటేశ్వరరావు (సిద్దిపేట) ఎ కృష్ణమాచారి (శంకరపేట) నరసింహారెడ్డి (ఆర్మూరు) పరాయి పేట వారాయణరావు (బన్సవాడా) రాఘవేంద్రరావు (నుహబూబ్ నగర్) వెంకట్రావు, కడవంగ (జాగిరకర్నూలు) వెంకటేశ్వరరావు (జనగాం) వెంకట్రాంరెడ్డి (గాడిపల్లి)

నీరుడి రామయ్య (నుకోల్) రామయ్య నుచ్చూరి (కల్వకుర్తి) లను కార్యవర్గ సభ్యులు గనియమించారు

32-వ సారి రక్తదానం

గూడూరు, జూన్ 29 న్యాయవాది శ్రీ యస్ వి నరసింహారావు 52 వ సారి రక్తదానం జనరల్ ఆస్పత్రిలో రక్తదానం చేశారు.

జీవిత భీమాసంస్థ వ్యవహారం

సర్వీస్ కమిషన్ సిఫార్సుల ఆమోదం: కేంద్రమంత్రి సమర్థన

కలకత్తా, జూన్ 29: జీవిత భీమా సంస్థ వ్యవహారంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ సిఫార్సులను ఆమోదించటంలో ప్రభుత్వం ఒక సంప్రదాయాన్ని పాటించిందని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ సేన్ ఈ వేళ ఇక్కడ అన్నారు

ప్రభుత్వోద్యోగులతో సంబంధం ఉన్న వ్యవహారాలను పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు నివేదించవలసిన అవసరం పట్టరీత్యా ప్రభుత్వానికి ఉన్నదని మంత్రి వివరించారు

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి చేసిన కొన్ని వ్యాఖ్యానాలను గూర్చి దేశంలో కలిగిన అపోహలను శ్రీ సేన్ వివరించారు న్యాయమూర్తుల ఎడల తమకుగల మిక్కుటమైన గౌరవ భావాన్ని వెల్లడిస్తూ శ్రీ సెన్ కలకత్తా న్యాయవాదుల గ్రంథాలయం కు తమకు ఉత్తరం వ్రాశారనీ, న్యాయమూర్తి శ్రీ బివియన్ బోస్ పట్ల వ్యక్తిగతంగా తమకు అమితమైన గౌరవం ఉన్నట్లు కూడా ప్రధానమంత్రి వివరించారనీ శ్రీ సేన్ తెల్పారు

న్యాయమూర్తులను గూర్చి, ముఖ్యంగా జీవితభీమా సంస్థ వ్యవహారంలో కొందరు ప్రభుత్వోద్యోగుల నవహేళనగా గూర్చి విచారించిన సంఘానికి అధ్యక్షుడుగా పనిచేసిన న్యాయమూర్తి శ్రీ బివియన్ బోస్ ను గూర్చి ప్రధాన మంత్రి చేసిన వ్యాఖ్యానాలను అసమ్మతి సూచిస్తూ ఇరువురు కలకత్తా న్యాయవాదుల గ్రంథాలయం క్లబ్ తీర్మానించింది

ప్రభుత్వం శ్రీ బి బి ఎన్ బోస్‌ను గౌరవిస్తూ దేనటానికి తార్కాణం, అనేక సందర్భాలలో విచారణ జరుపవలసిందని ఆయనను కోరటమేనని, ఇప్పుడు కూడా ఆయన జాతీయ వ్యవహారాలను విచారిస్తున్నారని న్యాయశాఖా మంత్రి అన్నారు

భారతదేశంలోని ప్రజల హక్కులను కాపాడేందుకు, సర్వభౌమాధికారం, న్యాయస్థానాలు ఉండాలని ప్రభుత్వం విశ్వసిస్తాందనీ, కొన్ని సమయాలలో అపోహలు వచ్చినా, న్యాయమూర్తుల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించటమే ప్రభుత్వ ఆశయమనీ, శ్రీ సేన్ వివరించారు

ఎన్. జి. వేల సమస్యలు

సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ సూచన

హైదరాబాదు, జూన్ 26 యస్ జి పీల సమస్యలు పరిశీలనకు ఆర్థిక మంత్రి అన్యాయితశ్రీ జి కాసవ పథ్యలతో సంఘాన్ని ఏర్పాటుచేసే బిగులు ప్రవీణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని కొత్తగాఏర్పడినఆంధ్రప్రదేశ్ సోషలిస్టు డెమోక్రటిక్ కార్యవర్గం కోరింది

శ్రీ బి జి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జరిగిన తీర్మానంలో జాన్ గకెటెడ్ ఉద్యోగుల సమస్యా పరిష్కారమును ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమునకు విచారం ప్రకటించి ప్రభుత్వం యస్, జి పీల సంఘమును చెదరింపులు విదుతులద్వారా అణచివేయుటకు పూనుకున్నారని కార్యవర్గం తెలియజేశారు

జూలై నెలాఖరు లోగా రాష్ట్రం అంతటా జిల్లా సంఘాలను ఏర్పాటు చేయాలని నిశ్చయించి ఈ విషయంలో పార్టీ కార్యకర్తలకుఅధికారంఇచ్చారు పనుగ్రంగా దర్శించి పార్టీ నియమావళినికూడా కార్యవర్గం ఆమోదించింది.

జిల్లా గెజెటీర్ల తయారి

ప్రభుత్వంచే సంపాదక మండలి ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 30: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రిందివారిని జిల్లా గెజెటీర్ల సంపాదకమండలి అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగను సభ్యులుగను నియమించారు

శ్రీ యం పి పాయి ప్రధాన కార్యదర్శి (అధ్యక్షుడు) శ్రీ యం టి రాజు, రిటైర్డ్ న్యూబోర్డు సభ్యుడు (ఉపాధ్యక్షుడు) సర్వశ్రీ డి ఎస్ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, శ్రీ ఎస్ గోవిందరాజులు నాయుడు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టరు సుబ్రహ్మణ్యం పి ఎస్ రావు (రిటైర్డ్ ఐ సి ఎస్), యం వెంకటరంగయ్య, హబీబుర్రహమాన్ అడిషనల్ అభివృద్ధి కమిషనర్ శ్రీ పి వరసింహం, ఇరిగేషన్ ప్రధాన ఇంజనీరు శ్రీ పి ఆర్ వెంకట్రామన్, ఆంధ్రప్రదేశ్ ప్రధానోద్యోగి శ్రీ రామదాలక్ రాయ్, పురాతన వస్తుశాఖ సూపరింటెండెంటు యం వెంకట్రామయ్య, కేంద్ర గజెటీరు సంస్థ ప్రతినిధి, జిల్లా గజెటీరు, సంపాదకుడు శ్రీ పి కె మూర్తి సభ్యులుగ నియుక్తులైనారు శ్రీ పి కె మూర్తి సంపాదకమండలికి కార్యదర్శిగ పనిచేస్తారు.

కార్పొరేషన్ కాంగ్రెసు పక్షం

కార్యనిర్వాహకుల ఎన్నిక

హైదరాబాదు, జూన్ 29: హైదరాబాదు నగరపాలక సంఘములోని కాంగ్రెసు సభ్యులు నిన్న సమావేశమై స్థాయీ సంఘానికి కాంగ్రెసు అభ్యర్థులుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు. శ్రీయుతులు రాజా రెడ్డి దానయ్య, రెబ్బా అంజయ్య, శంకర్ శర్మ, చంద్రభాను యాదవ్, పి శ్రీనివాసరావు

కాంగ్రెసుపక్ష ప్రధాన కార్యదర్శిగ శ్రీ యాదవరావు, ఉప కార్యదర్శిగ శ్రీ ప్రకాశసింగ్ ప్రధాన సంచాలకుడిగా శ్రీ చంద్రభాను యాదవ్, ఉపసంచాలకులుగ డాక్టరు మాధవ కోశాధికారిగ శ్రీ కొల్లు సూర్యనారాయణను ఎన్నికైనారు

ఈ సమావేశానికి శ్రీ ఆర్ యస్ కే అధ్యక్షత వహించారు రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీనూకల రామచంద్రారెడ్డి ఈ ఎన్నికల పరిశీలకులుగా హాజరయ్యారు.

గోవాడగెడ్డ ఆనకట్ట నిర్మాణం పథకం

పబ్లిక్ వర్క్స్ మంత్రిచే శంకుస్థాపన

పరవపట్టణం, జూన్ 30: కోట ఉరట్ల పంచాయతీ సమితిలోని కైలాసపట్టణం గ్రామంలో గోవాడగెడ్డపై ఆనకట్ట నిర్మాణం పథకానికి పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ కె వి. నరసింగరావు నిన్న సాయంకాలం శంకుస్థాపన చేశారు సభకు శాసనసభ్యుడు రాజా పాగి సూర్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు ఈ ఆనకట్ట నిర్మాణంవల్ల ఆ ప్రాంతంలోని ఇప్పటి 116 ఎకరాలకూ నీటివసతుంటా నిశ్చయ పడ్డయి కాకుండాపోటు అదనంగా 800 ఎకరాల పొలాలకు నీరు సరఫరా ఈ పథకానికి రు 1,42,000 అవుతుందని అందులో పంటకాలువల తవ్వకానికి కావలసిన భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇస్తామని కోట ఉరట్ల పంచాయతీ సమితి తరపున రాజా పాగి సీతారామరాజు చెప్పారు

కోట ఉరట్ల పంచాయతీ సమితి ప్రాంతంలో ఇటువంటి చిన్న నీటి పారుదల సౌకర్యాలు ఇంకా చాలా అవసరం జరుగుతున్నవి స్వ వి

ఇసుక మేటలవల్ల పల్లిపేటకు నష్టం

ఆదర్శగ్రామం నిర్మించే కృషి

శ్రీకాకుళం, జూన్ 28: పరవస్సు పేటతాలూకా పల్లిపేట గ్రామంలో పెబుయితి ఋతుపవనాలవల్లనూ, వంశధారనదివల్లా రెండు వీధులలో ఇసుక మేటలు వేసినవి ఇండ్లకప్పుమీద ఇసుక మేటవేసినంగున ఆ బరువుకు కొన్ని ఇండ్లకప్పులు కూలినవి ఈ గ్రామప్రజలలో ఎక్కువమంది బర్మా కాందిశీకులు జిల్లాకలెక్టరు శ్రీ ఖాసీ ఆలీఖాన్, అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ కె విశ్వనాథం, జిల్లాబోర్డు ప్రత్యేకోద్యోగి పల్లిపేటగ్రామం చూచి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు ఈ చేరువలో ఒక ఆదర్శగ్రామం కట్టించేందుకు జిల్లాకలెక్టరు యత్నిస్తున్నారు నివాసగృహాల నిర్మాణానికి పదిఎకరాల స్థలం శ్రీ పరాశర సీతారామయ్యగారు ఉచితంగా ఇస్తున్నారు గృహనిర్మాణ కృషిలో శ్రీ కె బాలరాయప్పల నాయుడు సహాయపడుతున్నారు

అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయం

కేంద్రంచేరు 10 వేలు సహాయం

హైదరాబాదు, జూలై 1: మధుమేహ వ్యాధిలో పరిశోధన జరిపేనిమిత్తం భారత ప్రభుత్వం వారు అమీర్‌పేటలో ప్రకృతి చికిత్సా కేంద్రమునకు రు 10,000 ల ఆర్థిక సహాయం మంజూరుచేశారు మధుమేహగోసల ఉచిత చికిత్సకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మంగుల వ్యాపారస్థుల సంఘం వార్షికోత్సవం జూలై 5వ తేదీన విజయవాడలో జరుగుతుంది

ఇండియాలో రాగిఖనిజం నిలువలు

న్యూఢిల్లీ, జూన్ 30 భారత భూగర్భశాస్త్ర సర్వేశాఖ వారు విడుదల చేసిన నివేదికలో ఇప్పటికు 8.87 మిలియన్ టన్నుల రాగి ఖనిజం ఉందని తేలింది

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ బిహార్, ఆంధ్రరాష్ట్రాలలోని రాగి నిధి ఉన్న స్థలాల్లో యీ శాఖవారు చేసిన పరిశోధనలు ఉత్సాహకరమైన ఫలితాలను సూచించాయి

భారత ఖనిజ సమాచారశాఖవారు ఖేత్రి, పరిసరాలలోని యీ ఖనిజం ఉత్పత్తికి యెంత ధనం ఖర్చయ్యేది తెలుసుకోవటానికి ఏం పూర్తి పరిశోధనలను జరుపుతున్నారు.

1958 లో రాగి ఖనిజం ఉత్పత్తి 4,80,000 టన్నులు.

శుక్రవారం ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్రధాని రాక

న్యూఢిల్లీ, జూన్ 30 ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ ఆర్ జి మెంజీస్ పాశ్చాత్య దేశాలలో పర్యటన గిందు పని ప్రదేశానికి తిరిగి వస్తూ, దారిలో ఇక్కడి మూడురోజులపాటు ఉంటారు. ఆయన శుక్రవారంనాడు ఇక్కడికు వస్తారు

శ్రీ మెంజీస్ ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకుని మాట్లాడుతారు శనివారంనాడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ను సందర్శించి, వారి ఆతిథ్యాన్ని స్వీకరిస్తారు.

ఢిల్లీ తప్పేముందు శ్రీ మెంజీస్, కరాచీలో ఒకరోజు ఉండి పాకిస్తాన్ అధ్యక్షునితో మాట్లాడుతారు

శ్రీ మెంజీస్ ఆదివారం పాయంత్రం కలకత్తామీదుగా ఆస్ట్రేలియా బయలుదేరుతారు.

చదవాలి - సుఖపడాలి!



దాంపత్య జీవితంలో బలహీనులయి, పాశవికమయ్యేవారి సుద్దరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్వప్నస్కలనం ఇతర దుర్భాగ్యాలు చెడ్డవే అయినను, వాటివల్ల అందరూ అనుకొనే ప్రమాదాలు లేవని నిరూపించిన వివరాలు, ఒకవంతు వీర్యానికి 80 వంతుల రక్తం నష్టం అవుతుందనేది అబద్ధమని రుజువుచేసిన వివరాలు, వీటిలో హస్తప్రయోగాలు, కొన్నిసార్లు, ఉద్వేగపరిస్థితులలో తీసుకోవలసిన జాగ్రత్తల

గంటల పంచాంగం

విశాఖపట్నం శ్రీక్షేత్ర శ్రీ క్రోధనామ సం॥ 1959 శకం జూలై 3 శుక్రవారం సూ॥ క్రమాయణ రా॥ 6-16 రోహిణి రా॥ 8-1 తర్వాత 18-5 ల 19-56 వ॥ వర్జ్యం జూలై 4 శనివారం రా॥ తదుపరి పూర్వా. మృగశిర రా॥ 5-28 వర్జ్యం 9-11 ల 10-57 వ॥

ఆంధ్రపత్రిక

ఒకరోజుకి మాత్రమే
కనుక దయచేసి తన మనుమలకు గాని లా
కొనుటకు కన్న పేరుకునికి
మీరాయుటకు తగుమనుకు తెల్పగలరు
(మహాకవి శ్రీశ్రీ)

విశాఖపట్నం శ్రీక్షేత్ర శ్రీ క్రోధనామ సం॥

శుభ్రవారం

కొత్త నూనె కంపెనీ

పెట్రోల్ మొదలైన నూనె పదార్థాల పంపిణీ బాధ్యతను ప్రభుత్వం చేపట్టవలసినట్లు కేంద్రప్రభుత్వపు గనులు, నూనె శాఖ మంత్రి శ్రీ మూలవియా మార్చినెలలోనే రాజ్యసభలో ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం దేశంలో ఈ పదార్థాల ఉత్పత్తి, దిగుమతి, పంపిణీ మొదలైన వ్యవహారమంతా విదేశీ కంపెనీల హస్తగతమై వున్నకారణంచేత, ఆ వ్యాపారస్థులతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన సంప్రతింపులు జరుపుతున్నట్లు కూడా శ్రీ మూలవియా ఆనందర్భంలో తెలియజేశారు. యుద్ధసమయంలోనూ, శాంతి సమయంలోనూ కూడా ప్రజాజీవితంలో అత్యంత ప్రధానమైన స్థానం ఆక్రమించే నూనె వ్యాపారం విషయంలో గుత్తజ్యాపారాన్ని అరికట్టి, ఆ పదార్థాలు పరమైన ధరలకు ప్రజలకు అందేట్లు చూడడమే ప్రభుత్వసంకల్పమని వివరించారు.

నూనెకంపెనీల ప్రతినిధులతో సాగుతున్న సంప్రతింపులు ఏ స్థితిలో వున్నవో తెలియదుగాని, ప్రభుత్వ స్వామ్య రంగంలో నూనె విక్రయం, విడువల కార్యక్రమంనిర్వహించే మొదటి సంస్థ రిజిస్ట్రేషన్ మాత్రం పూర్తి అయింది. 'ఇండియన్ ఆయిల్ కంపెనీ' అనే పేరుతో పన్నెండుకోట్లు పెట్టుబడితో ఈ కొత్తసంస్థను ప్రారంభించదలిచారు గౌహతి, బరోనీలలో తీర్చాటవుతున్న రెండు కొత్త శుద్ధి యంత్రాగారాలు తయారుచేసే నూనె పంపిణీ వ్యాపారమంతా ఈ కొత్త కంపెనీద్వారానే జరుగుతుంది. ప్రస్తుతం వ్యక్తిస్వామిక రంగంలో నూనె విక్రయం, విడువల, విక్రయం సాగిస్తున్న సంస్థల వ్యాపారానికి కాలు స్థాపిస్తున్న కంపెనీవల్ల వివిధమైన ప్రతిబంధకాలు ఏర్పడనీ అధికారికత్వ స్పష్టీకరించడం హర్షించదలసిన విషయం. భవిష్యత్తులో వీటిని జాతీయపరచి ఇప్పటికి మూత్రంతాను ఉత్పత్తి చేసే నూనెను మూత్ర మే తమ కంపెనీద్వారా పంపిణీ చేస్తుంది అని ఆశ.

నూనెపంపిణీ ఉత్పత్తి, వ్యాపారాన్ని ప్రభుత్వం క్రమక్రమంగా స్వాధీనపరచుకోవలచిరందుకు ఎవరూ వ్యతిరేకమైన అక్షేపణ చెప్పజాలరు వీల్లేదు. అయితే ఒకవిషయం మరువరాదు. నిత్య వ్యాపార రంగంలో ప్రభుత్వ ప్రత్యక్ష ప్రమేయం అరోజు కారోజు ఎక్కువవుతున్నది. ప్రభుత్వ అధ్యక్షతన ఆహారోత్పత్తి ఎక్కువ పుష్కలంగా పండే నిమిత్తం ఒకటి వున్నది. ప్రస్తుతం ఎంతో సాగుతున్న సూనెవిక్రయ రంగంలో అవిధ నైజ నిర్వాహోపణలకు అవకాశం లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీదవున్నది.

మనదేశం నూనెలకు 55లక్షల టన్నుల కిరసనాయిలు దిగుమతి చేసుకుంటున్నదనీ, దీని ధర అడంగుడ టన్నుకు రు 157 లు వుంటే ఇక్కడ రు 560 కు విక్రయించడం జరుగుతున్నదనీ దీన్ని తగ్గించడమే తమ ఉద్దేశమనీ శ్రీ మూలవియా అన్నారు ఇక ప్రభుత్వం తన స్వంతరంపెనీ ద్వారా తక్కువధరకు అందజేయగలుగుతుందో లేదో చూడాలి

ఆంధ్ర విశ్వవిద్యాలయం బి ఏ (ఆనర్సు) ఫలితాలు

జాబితాను, జూలై 29: ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపక 1959 మార్చి-ఏప్రిల్ లో బి ఏ (ఆనర్సు) డిగ్రీ పరీక్షలో ఈ కింది విద్యార్థులు కృతార్థులైనారు

మొదటి పార్టు

4 వ భాగం-ఇంగ్లీషు-సాహిత్యం, ఇంగ్లండ్ చరిత్ర: 102 106 107 109 111 112 114 115 116 117 118 119 120 122

రెండవ పార్టు

మొదటి తరగతి 801 826

రెండవ తరగతి: 805 821 824 825 828

మూడవ తరగతి: 802 808 807 810 811 818 814 815 817 818 820 822 823 829 882

బి ఏ డిగ్రీ అర్హులు 812 216 806 808 819 880 881 నంబర్లు

ఫలితాలు తరువాత ప్రకటిస్తారు

పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాలచే రాకెట్ ప్రయోగం

చండీఘర్, జూలై 1: పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాలవారు నిన్న ప్రయోగించిన రాకెట్ కాకెట్లలో ఒకటి, 36 మైలుఎత్తులకు వెళ్ళినట్లు, ఈ కళాశాల అధికారులు తెలియజేశారు ఇక్కడికి 35 మైళ్ళ దూరంలో ఉన్న జాతాయణ్ ఘరీ పైనికకేంద్రంనుండి ఈ ప్రయోగం జరిగింది

వరదలలో నూరు ప్రాణాలబలి

బోగోటా (కొలంబియా), జూలై 1 వర్షము కొలంబియాలో పోయవారం విపరీతమైన వరదలవచ్చి జనాభా నూరుమంది ప్రాణాలు కోల్పోయి వుంటారని అనుకొంటున్నారు.

రైల్వేల ఆదాయాభివృద్ధి

నిరుటికంటే దాదాపు 7కోట్లు అధికం

న్యూఢిల్లీ, జూలై 1: భారతరైల్వేలు ఈ ఆర్థికసంవత్సరంలో మొదటి రెండు మాసాలలోను బాగా డబ్బు చేసుకున్నాయి. సాధారణరాజాన, ప్రయాణీకులు - ఉత్పత్తి సాధనాలు కనిపిస్తున్న ఈ అర్థవలనుబట్టి చూస్తే, 1958-59లో తగ్గిపోయిన రైల్వే ఆదాయాలు మళ్ళీ ఇప్పుడు పుంజుకోవటం ఆరంభించినట్లు కనిపిస్తుంది

1959 ఏప్రిల్, మే మాసాలలో ప్రయాణీకులు, సామానుల రవాణాల రెండిటిలోను క్రిందటసంవత్సరంకంటె ఆదాయాలు హెచ్చినట్లు అధికారిక రైల్వే రైల్వేశాఖ ప్రకటించిన లెక్కలనుబట్టి వెల్లడిఅయింది ఈ పెరుగుదల ముఖ్యంగా సామాన రవాణాలో కనిపిస్తున్నది 2 దశ ప్రణాళికా కార్యక్రమాలు ఉద్ధృతంగా సాగుతుండటమే దాదాపుగా దీనికి కారణమని భావిస్తున్నారు.

క్రిందటసంవత్సరం సామానురవాణాలోను, ప్రయాణీకులలోను రెండిటిలో సూచా రైల్వే ఆదాయం తగ్గిపోయింది దీనికి అనేక కారణాలు చెప్పారు. పిబిలో వ్యాపారం పడిపోవటం ఒక కారణంగా తెలిపారు. 1958 59లో 120లక్షలటన్నుల సామానును అదనంగా చేరవేయవలసి వుంటుందని అంచనాలు వేశారు. అయితే ఇది 50 లక్షల టన్నులకు పడిపోయింది

ఇటువలె రెక్కల ప్రకారం సామానురవాణాద్వారా 1958 మేలో రు 56 కోట్ల 50 లక్షలు ఆదాయంరాగా ఈ సంవత్సరం మేలో ఈ ఆదాయం 42 కోట్ల 8 లక్షలకు పెరిగింది అదేవిధంగా ప్రయాణీకులనుంచి లభించిన మొత్తం సూడా రు 22 కోట్ల 51 లక్షలనుంచి రు 28 కోట్ల 47 లక్షలకు హెచ్చింది ఈవిధంగా మొత్తం రైల్వేఆదాయం రు 68 కోట్ల 57 లక్షలనుంచి రు 70 కోట్ల 29 లక్షలకు పెరిగింది

పాకిస్తాన్‌లో నిర్బంధ పదవీ విరమణ

18 మంది అధికారులపై అసమర్థతఅవినీతినేరాలు

కరాచీ, జూలై 1: అసమర్థత కారణంగా తక్కువజీతాలవారి తొమ్మిదిమంది సివిలియన్ అధికారులను పదవీవిరమణ చేయవలసినదిగా పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ గవర్నర్ ఉత్తరువు చేశారు పరిశీలనసంఘాల నిర్దేశకము పురస్కరించుకొని అధ్యక్షుడు ఈవిధంగా ఆదేశించారు.

ఈ అధికారులలో ఇంజనీర్లు, విమానాశ్రయ అధికారులు, జాతీయరణశాఖ అధికారులు మొదలగువారు వున్నారు

అసమర్థత, భ్రష్టాచారం, అవినీతి కారణాలపై ఇంకా తొమ్మిదిమంది రాష్ట్ర సివిల్ సర్వీస్ అధికారులను కూడా పదవీవిరమణ చేయవలసినదిగా జనరల్ అయూబ్ ఖాన్ ఆదేశించారు

శ్వేతవనితను చెరచటానికి యత్నం

నీగ్రోకు మరణశిక్ష

న్యూఛార్ట్ (దక్షిణ కారోలినా), జూలై 1: ఒక శ్వేతజాతి స్త్రీని చెరచటానికి యత్నించిన ఒక నీగ్రో యువకునికి గవర్నర్ శిక్ష విధించారు ఇతనిని తయ దలచవలసినదిగా, జూరీ నిర్ణయం చేయవలసివల్ల, విధిగా మరణశిక్ష అమలు జరుగుతుంది ఈ జూరీలో తెల్లజాతి నీగ్రోలు ఉభయులు ఉన్నారు వీరంతా పురుషులే ఈ నీగ్రోయువకుడు, శ్వేతవనిత యింటి వద్దనే ఈ అపచారం చేశాడు

ఇట్లాంటి నేరానికి దక్షిణ కారోలినా చట్టంప్రకారం మరణశిక్ష విధిస్తారు.

మునిసిపలు స్థాయి సంఘం ఎన్నికలు

హైదరాబాదు, జూలై 30: హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ నిన్న మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షతన సమావేశమై స్థాయిసంఘాలకు శ్రీ యర్రం సత్యనారాయణ మనిషించిన అను పేర్లను ఆమోదించారు

12 మంది సభ్యులంతో ఈ స్థాయి సంఘంలో ప్రతిపక్షమువారు నలుగురు ఇద్దరు వున్నారు.

నిన్న ఆమోదించిన అను పేర్లు ఎవరు: శ్రీయుతులు జి పండయ్య, పి శ్రీనివాసరావు, కాజా రెడ్డి కేశవర్ సింగ్ వర్మ, రేవా అంజయ్య, తంగ్రభాను యాదవ్

గత ఆదివారం హైదరాబాదు మునిసిపల్ కాంగ్రెసుపక్షం సమావేశమై శ్రీ యర్రం సత్యనారాయణను మునిసిపల్ కాంగ్రెసుపక్షం నాయకునిగా ఎన్నుకున్నారు.

ఇతర కార్యనిర్వాహకులుగా లూ క్రిందివారు ఎన్నికైనారు

ఉపనాయకుడు-శ్రీకంజారి వెంకట నరసింహారావ్యాల, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. యాదవరావు, ప్రధాన కార్యదర్శి-చంద్రభానుయాదవ్, ఉపకార్యదర్శి-శ్రీహరికిషన్ వర్మ కోశాధికారి శ్రీ కాల్వ సూర్యనారాయణ, పాలక వర్గం సభ్యులు: సర్వశ్రీ గులాంఆజ్ జలీ బియాబాని, మహేంద్రజీత్, డి. ఎస్ బాబూరావు యాదగిరిరావు, రామారావుడోత్, రంజిత్ సింగ్, కె లక్ష్మీనారాయణ్, జి నారాయణరెడ్డి, బన్సీలాల్ కైవ్వాల్

సర్కారుభూముల సాగుకు సహకార కౌలుదారీ పద్ధతి

రాజస్థాన్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన పరిశీలకసంఘం సిఫార్సు

జైపూర్, జూలై 1: సర్కారు భూములను, కనుకకాలపు కరిక్ష ప్రమాణం నిర్మాణం ఇంకటంకల్ల సర్కారు వశమయ్యే భూములను సాగు చేయించటానికి కౌలుదారీ వ్యవసాయ సహకార సంఘాన్నొకదాన్ని ఏర్పాటు చేయాలని రాజస్థాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒకసంఘం సూచించింది.

ఈ భూముల విషయంలో సహకార సేద్యపద్ధతిని ప్రవేశపెట్టే విషయమై పరిశీలించటానికి ఈ సంఘాన్ని నియమించివున్నారు

సహకార సేద్యపద్ధతిని ప్రవేశపెట్టటం, మామటమా అనేసంగతి భారతప్రభుత్వం, అందుకు ఒక సమగ్ర ప్రణాళికను తయారుచేయటానికి నియమించినసంఘం నివేదిక వచ్చిన తర్వాత ఆలోచించవచ్చునని, ఈలోగా ఈ ఏర్పాటుచేయటం మంచిదని ఈ సంఘం సూచించింది

ఈ కౌలుదారీ వ్యవసాయ సహకార సంఘం తన అధీనంలోని భూమిని చిన్న చిన్న ముక్కలుగా విభజించి సంఘంలో సభ్యులైనవారికి కౌలుకిస్తుంది. మొత్తం భూమిఅంతా సంఘం నిర్వహించే ఒక సభ్యకంప్రకారం సాగు కావలసివుంటుంది అయితే ఆ పని కాన్ని ఏ విధంగా అమలు జరపట మనేది ఆయా కౌలుదారుల ఇష్టం ప్రతి కౌలుదారూ తనకు ఇచ్చిన మడిని గాను సంఘానికి నిర్ణీత మొత్తం కౌలు చెల్లిస్తారు. పోతే అమడిలో ఆరకు పండించేదంటను అతని యిష్టానుసారం అనుభవిస్తాడు.

ఇంజినీరింగ్ డిప్లమా పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూలై 2: రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణమండలి 1959 ఏప్రిల్-మే నెలల్లో నిర్వహించిన ఇంజనీరింగ్ డిప్లమా (పాత నిబంధనలు తెలంగాణా ప్రాంతం) మొదటి సంవత్సరం ప్రభుత్వ పరీక్షలో ఈ క్రింది సంబర్లు గలవారు పుత్తీర్ణులయ్యారు

ద్వితీయశ్రేణి 70 71 77 86 89 95 102 04 06 56 61 66 69

తృతీయశ్రేణి 9 14 16 టు 19 26 26 28 29 30 32 36 39 40 టు 48 50 58 టు 55 60 61 68 64 88 88 90 91 98 94 96 98 101 09 16 టు 17 28 30 37 38 44 టు 47 50 52 58 55 57 67 68 70

ఒక సబ్జక్టులో తప్పినవారు మార్క మాటిక్స్ 12 72 160

మెకానిక్స్ (థీరీ) 5 119 132

జనరల్ సైన్సు (థీరీ): 2 8 74 75 78 79 80 125 62 68 65.

ఇంగ్లీషు 108 21 86

రెండు సబ్జక్టులలో తప్పినవారు:

మెకానిక్స్ (థీరీ) జనరల్ సైన్సు (థీరీ) 8 128 127

మెకానిక్స్ (లేబొరేటరీ), జనరల్ సైన్సు (థీరీ) 6 మాత్రం.

మెకానిక్స్ (థీరీ), మెకానిక్స్ (లేబొరేటరీ) 110 మాత్రం

మెకానిక్స్ (థీరీ), ఇంగ్లీషు: 132 మాత్రం

ఈ క్రింది సంబర్లుగల అభ్యర్థులు సాంకేతిక విద్యామండలి 1959 మార్చి, ఏప్రిల్ లో నిర్వహించిన మెకానికల్ ఎలెక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ (తెలంగాణా ప్రాంతం) డిప్లమాపరీక్షలలో పుత్తీర్ణులయ్యారు

మెకానికల్ ఇంజనీరింగ్ (యల్ యం ఇ)

ద్వితీయశ్రేణి: 1 టు 4 7 11 12 18 19 88 88 47 48

తృతీయశ్రేణి: 85 86 87 46.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ (యల్ ఇ ఇ)

ప్రథమశ్రేణి: 59 68 78

ద్వితీయశ్రేణి: 51 52 56 60 68 71 72 75 86 92 టు 95 97

తృతీయశ్రేణి: 99 మాత్రం

ఆటో మొబైల్ ఇంజనీరింగ్ (యల్ ఎ ఇ)

ద్వితీయశ్రేణి: 101 03 04 05 07 09 11

తృతీయశ్రేణి: 112 10.

కెమికల్ ఇంజనీరింగ్ (యల్ కె.ఇ.)

ప్రథమశ్రేణి: 126 36 53 74 77 80 93 217 19 20 21 23 24 28.

ద్వితీయశ్రేణి: 121 123 24 31 38 84 87 89 46 54 57 61 65 78 91 99 201 03 టు 07 10 టు 14 16 18 22 25 28 31 32 34 36 38 39 40 41 44 47 48 50 54 55 59 60 62 టు 65 67 69 86 85 86

తృతీయశ్రేణి: 202 03 09 15

వ్యాయామ విద్యా పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూలై 1: 1959 ఏప్రిల్ లో విజయవాడలో జరిగిన వ్యాయామవిద్యలో అధ్యాపకుల పరీక్షలో ఈ క్రింది సంబర్లు గలవారు పుత్తీర్ణులయ్యారు.

హయ్యర్ గ్రేడ్

ప్రథమశ్రేణి: ఎవరూ లేరు.

ద్వితీయశ్రేణి: 3 8 టు 11

తృతీయశ్రేణి: 1 8 టు 7 12 64 65 79 80

లోయర్ గ్రేడ్

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 28 80.

తృతీయశ్రేణి: 59 61 69 76.

పన్నెండేళ్ల బాలిక కాళ్లూ చేతులు ఖండన: ఇద్దరి హత్య

బీహారు బందిపోటు దండు ఘోరకలి

జమాల్‌పూర్ (బీహార్), జూలై 1: బందిపోటుదండు ఇద్దరిని చంపి, ఒక బాలిక కాళ్ళు చేతులు నరికివేసి కొన్నిచోట్ల దుకాణాల సొత్తు ఎత్తుకుపోయిన వుదంతం ఒకటి నేడు తెలియవచ్చింది

మాంఘీర్ జిల్లా కశాకా గ్రామంలో పెద్దన్న పొగాకువ్యాపారం కాత్రి జరిగిందట ఈ ఘోరకలి ఆ వూళ్ళోని ఒక ధనికుని ఇంటిపై ఈ దండు దోపిడీ చేసిందట ఆ బాలికకు 12 ఏండ్లు ఈ దోపిడీలో ఇంకా చాలామంది డబ్బులు తగిలాయిట మొదటిన డబ్బులు తగిలినవారిని మాంఘీర్ ఆస్పత్రిలో చేర్చినట్లు తెలిసింది

రాజధానిలో పంచదారఅమ్మకం

హైదరాబాదు, జూలై 27: నగరంలో పంచదార అమ్మకమునకు మరికొన్ని చిల్లర దుకాణాలు ఏర్పాటు చేయాలని ధాన్యం చిల్లరవర్తకసంఘాల సమాఖ్య సూచించింది

పంచదార సిండికేటు నగరంలో వివిధ ప్రాంతాలలో 50 చిల్లర డిపోలను ఏర్పాటుచేసి నేరు రు 1 07 వరకు పంచదార విక్రయిస్తున్నారు కాని పౌరుల అవసరానికి తగినన్ని లేవనుచు ఇబ్బందిగా వుందని సమాఖ్య తెలియజేస్తున్నారు.

గోదావరి డెల్టాలో దాళావాకు నీరు

(1 వ పేజీ తరువాయి)

కారణము దెబ్బతిన్న భూములు, కాలవ నీరు సరిగా అంద నీలు లేనిభూములు, పారబా సాగుచేయని పక్షములో ప్రతి ఏడు జాళావాకు నీరు సరఫరాచేస్తారు ఏమద్రపు ఒడ్డుగ మరూరు రెండుఅడుగుల ఎత్తుపల్లపున్న భూములో ప్రభుత్వం పంట నష్టము అయినపక్షములోగూడా ప్రతి సంవత్సరం జాళావాకు నీరు సరఫరా చేస్తారు

ఇతర భూములు, మరుగుదెబ్బ, మున్నగు కారణాలవల్ల మొదటిపంట దెబ్బతింటే మూడు నెలల్లో రెండోపంటకు జాళావాకు నీరుఇస్తారు

ప్రతి సంవత్సరం మార్చి 15 వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వ తేదీ వరకు నీరు అందే భూములన్నింటికీ నీరు సరఫరా ఇబ్బందికాని పక్షంలో సంవత్సరం విడిచి సంవత్సరం జాళావాకు నీరు అందజేస్తారు ఇప్పుడు ఈ రకం పొలాలకు గోదావరి తూర్పు డెల్టాలోను, పశ్చిమ డెల్టాలో మూడోజిల్లా కొత్తపారి జాళావాకు నీరుపొందగలుగుతున్నారు కొత్తగచేసిన ఏర్పాట్లవల్ల ఇల్లాంటి పొలాలన్నింటికీ సంవత్సరం విడిచి సంవత్సరం జాళావాకు నీరు అందుబేలు జరుగుతుంది

డెల్టాలో పంచదార ఫ్యాక్టరీలకింద భూములు పుంజే ప్రాంతంలోను, కొబ్బరి మొదలగు తోట భూములు పుంజే ప్రాంతంలోను ఆ భూములపై పంటల స్థిరీకరణ కాలవల స్థిరీకరణ కూడా చేస్తారు ఇటువంటి భూములకు మూడోజిల్లా కొత్తపారి జాళావాకు నీరు అందజేస్తారు ఈ పంటలకు సంవత్సరంలో ఎక్కువభాగం నీరు అవసరం అవుతుంది గనుక వీటి నిమిత్తం చేయగా స్థిరీకరణ చేస్తున్నారు

మామూలుగ స్థిరపరచి 15 వ తేదీ వరకు తక్కువ నీటితో సాగు అయ్యే భూములకు నీరు అందజేస్తారు. ఈ తరగతిలో మువ్వు మున్నగు పంటలు వస్తాయి నీటిసరఫరా బాగావుంటే మార్చి 15 వరకు కూడా ఇలాంటి పంటలకు ఇకముందు నీరు అందజేస్తారు

ఈ భూములు స్థిరీకరణకు ఒక డిప్యూటీకలెక్టరు, ఒక ఎగ్జిక్యూటివు ఇంజనీరు వున్నారు వీరు డెల్టాలో ఆయాగ్రామాల్లో ఆయా తరహాలకు జాళావాకు ఏవిధముగా బాధము పొందకలెకో భూముల పరిశీలించి ప్రకటన చేస్తారు ఆ ప్రకటనకు ఆక్షేపణవున్న రైతులు జిల్లాకలెక్టరుకు, మూడోడెంటెండింగ్ ఇంజనీరుకు అప్పీలు కాగలవు వెనుకటివలె ఈ సంవత్సరం అంతా నీటి స్థిరీకరణ ఉద్యోగులు భూములు స్థిరీకరణ చేయాలని నిర్ధారించుకుంటే ఆయాగ్రామాలకు లోబడి నిర్ధారణ అయిన భూములకు తప్ప అదనముగా భూములకు నీరుజాళావాకు అందజేయ ఇకముందు పనుచేయరు ప్రజాప్రతినిధులు అంగీకరించిన ఈ సూత్రాలను నిర్ణయాలను తిరిగివ్రాయటం పక్షము, ప్రత్యేక ప్రధాన ఇంజనీరు ప్రభుత్వానికి నివేదించారు. ఈ సూత్రాలతో జాళావాకు ఇంకనూ అమలుపడుతున్న సంవత్సరాలలో తగ్గకలదు అని అధికారులు తగ్గాలాడుతున్నారు.

అభియోగపత్ర సమర్పణ

(1 వ పేజీ తరువాయి)

పరిశీలించదలచినట్లుంది నియంతృత్వంలో సమ్మేళనగల ఒక పార్టీ కేరళలో ప్రభుత్వాన్ని నిర్వహిస్తోంది వారు(కమ్యూనిస్టు ప్రభుత్వం) రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారనీ, అధికారాన్ని దుర్వినియోగ పరుస్తున్నారనీ మాకు విశ్వాసం కుదిరింది ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని తుంటుంటేంచే పాపుక్క ఎవరైనా ఉంటుందా? ఇలాంటి పర్యవసానం పొల్పాలే ఏ పార్టీకాను ప్రభుత్వం పై పైనా తిరుగుబాటు జరపడం ప్రజల జన్మహక్కు అయితే కేరళ పార్టీకాని అధికారప్రభుత్వం కాదు అందువల్ల ఇక్కడ తిరుగుబాటు అనే ప్రసక్తే లేదు అన్ని పంచవర్షాలలోను అహింసాత్మకంగా వ్యవహరించాలని మనకు స్వాతంత్ర్య సమరం నేర్పించింది అందువల్ల రాష్ట్రంలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపై కేరళ ప్రజల అహింసాత్మక పోరాటాన్ని సాగిస్తున్నారు. శాంతియుతంగాను, అహింసాత్మకంగాను జరిగే ఈ ఆందోళనకు ఎవ్వరూ అర్థంతరం చెప్పరనే భావిస్తున్నాను"

ఇక రెండే పద్ధతులు

ఇకముందు ఆందోళన ఏ విధంగా ఉంటుందన్న ప్రశ్నకు ఈ విధంగా సమాధానం ఇచ్చారు

"ఇప్పుడు రెండే రెండు పద్ధతులన్నాయి రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసికొనడం అన్నది దీనిలో ఒకటి రెండవది అహింసాత్మక పోరాటం ద్వారా కేరళ ప్రజలే ప్రభుత్వాన్ని స్తంభింప చేయడం వీటిలో ఏ పద్ధతి ద్వారా నయినా కొద్ది వారాలలో మే ఫలితాన్ని పొందగలమన్న నమ్మకం నాకు విశ్వాసం కాస్త్రంలో జోక్యంచేసికొనడానికి ముందు మంచికే ఆ పని చేస్తున్నారన్న విశ్వాసాన్ని కూడ ప్రజలలో కేంద్రం కలుగచేయ వలసి ఉంది అహింసాత్మక పోరాటంద్వారా ప్రభుత్వాన్ని స్తంభింపచేయడం కొద్ది రోజులలో సాధ్యంకాదు రాష్ట్రంలో అత్యధిక సంఖ్యాపరులు కోరుకున్నట్లు ప్రభుత్వం కాలేదామా ఇప్పుడ కూడ ఏ విధంగా నయినా ప్రభుత్వాన్ని తొలగ గ్రోయడానికి మేము కృతనిశ్చయులమై ఉన్నాం"

అజయ ఘోష్‌కు శ్రీ అల్లూరు జవాబు

న్యూఢిల్లీ, జూలై 1 కాంగ్రెస్ అధిష్ఠానవర్గం రెండు కాళ్ళతో వ్యవహరిస్తోందని కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ చేసిన విమర్శకు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంఉన్న ఏరాష్ట్రంలో నయినా కేరళలోని పరిస్థితి సంధిస్తే, అక్కడ కూడా కాంగ్రెస్ కేరళపట్ల అనుసరించిన విధానాన్నే అనుసరిస్తుంది అని స్పష్టంచేశారు

"కాంగ్రెస్ ప్రభుత్వాలు తప్పులు చేసివుండవచ్చు కాని ఆ విధానాలు, పరిపాలనా నిర్వహణ ప్రజలలో కొంత మందికి అసంతృప్తి కలిగి ఉండవచ్చు అయితే కేరళలో ప్రభుత్వాన్ని అత్యధికులు ప్రతిఘటిస్తున్నట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఏ రాష్ట్రంలోనూ లేదు ఒకటి, రెండు పండ్రాలలోకాక, ప్రతి విషయంలోనూ అసంతృప్తినిపొంది ఏ కాంగ్రెస్ ప్రభుత్వంపై నయినా ఇప్పుడు కేరళలో మాదిరిగా శాంతియుత పోరాటాన్ని ప్రారంభిస్తే, కాంగ్రెస్ ప్రస్తుతం వ్యవహరించినట్లే అప్పుడూ వ్యవహరిస్తుంది కాని కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలకావడంవల్లా, ప్రజాభిప్రాయానికి అధిక విలువ నివ్వడంవల్లా అప్పుడు అధికారవర్గ అంతర్గతంగా జోక్యం కలిగించుకొని, రాష్ట్రప్రభుత్వాన్ని పరిరక్షించగలదు కేరళలో ప్రజలు ఎన్నిసార్లు కోరినా కమ్యూనిస్టు ప్రభుత్వం తన విధానాలను సవరించుకోవడంవల్లనే కేంద్రంలో గోవిందు పంతు ప్రభుత్వం ఇప్పుడు కేరళలో పరిస్థితి కలిగించి ఎన్నికలలో పాల్గొని, ప్రజాభీష్టాన్ని తెలియజేయవలసిందిగా కోరుతోంది

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి ఉంటే ట్లుగా గత 26 నెలలుగా కాంగ్రెస్ ప్రయత్నించింది కాని ఫలితం ఏమీ లేకపోయిందన్నారు కమ్యూనిస్టులకు, వారి పాలనధోరణులకు ఒకట్టాన్ని, ఇరకాటం కలిగించే చట్టాన్ని కేరళ ప్రభుత్వం అమ్యయించ జేస్తాందని విమర్శించారు నిరాశాపెందిన కాంగ్రెస్‌వాళ్ళు లూ ఆంధ్రోళనను పుట్టించారని కమ్యూనిస్టులుచేసే విమర్శ అర్థరహితమైనదే కాక మూర్ఖత్వమనికూడా వ్యతిరేక మన్నారు

దర్పలకు నాయర్ సంఘం, బిషప్పుల నిరాకరణ

తిరువేంద్రం, జూలై 1: విశాల చట్టంపై పంచప్రదింపులకు ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ పంపిన ఆహ్వానాన్ని నాయర్ సంఘం, బిషప్పు నిరాకరించారు ఆహ్వానం ప్రకారం కేరళలో ముఖ్యమంత్రినే కలిసి కృషిచేస్తూ ఉంది

దర్పలకు తగిన జాబాబ ప్రభుత్వం కారణంగా యీ ఆ స్కరించినట్లు వీరు కేరళ స్టేట్ కాంగ్రెసు పార్టీ కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీ పి టి చాకో ముఖ్యమంత్రి తోటలో ఇలా ప్రకటించింది.

శ్రీ కృష్ణమేనన్ పోరాటంగా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నిర్వహణ వ్యవహారాలు, పారిశ్రామికాభివృద్ధి గూర్చి వివరిస్తూ కొందరు ఉద్యోగులు పాత పద్ధతులకు అలవాటుపడి, పాటిని విడిచి పెట్టలేకుండా ఉన్నారని చెప్పినట్లు మాస్కో వార్తా సంస్థలు ప్రకటించాయి.

శ్రీ కృష్ణమేనన్ పోరాటంగా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నిర్వహణ వ్యవహారాలు, పారిశ్రామికాభివృద్ధి గూర్చి వివరిస్తూ కొందరు ఉద్యోగులు పాత పద్ధతులకు అలవాటుపడి, పాటిని విడిచి పెట్టలేకుండా ఉన్నారని చెప్పినట్లు మాస్కో వార్తా సంస్థలు ప్రకటించాయి.

పశ్చిమ జర్మనీ కొత్త అధ్యక్షుడు

బెర్లిన్ జూలై 1: క్రిస్టియన్ డెమొక్రాట్ కాబినెట్ మంత్రి శ్రీ హెన్రిచ్ లుబ్కే పశ్చిమ జర్మనీ కొత్త అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

తొలుతనే శ్రీ ఎం కె హెన్రిచ్ అధ్యక్షుడు శ్రీ హెన్రిచ్ లుబ్కే కాబినెట్ కూటేదేశారు.

కేరళలో కమ్యూనిస్టుల పతనం ఇక రోజుల్లోనే

పరిపాలన స్తంభించిపోయిందని అశోక్‌మెహతా ఉద్ఘాటన

కుర్నూల్, జూలై 2: కేరళలో కమ్యూనిస్టు పరిపాలన పరిపక్వత పరిశోధనలో పడిందనీ, అది ఎంతో తొందరగా జరిగితే ఆ రాష్ట్రప్రజలకు అంత మంచిదనీ ప్రజా సోషలిస్టుపార్టీ ప్రముఖుడు శ్రీ అశోక్ మెహతా ఇచ్చారు ఇక్కడ అన్నారు.

శ్రీ మెహతా కేరళలో ఒక వారం రోజుల పర్యటించి తిరిగి ఇక్కడికి వచ్చారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కేరళలో అన్ని పార్టీ బృందాలు సంఖ్యాపరులైన ప్రజలూ ఎదురు తిరిగేసరికి కమ్యూనిస్టు పరిపాలన జారిపోయిందని అభిప్రాయపడ్డారు.

అక్కడ కాంగ్రెసువారి పరిపాలనకు ఏర్పడబోయే పక్షంలో మార్పుకంటే కన్నా కర్నూలు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయటమే మేలని శ్రీ మెహతా అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు అంగీకరించటం లేకపోవటం కారణం చెప్పి గవర్నరు అదనపు చేయవచ్చునని, అదొక ప్రతికూలపక్షం అయినట్లే పిలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయమని అడగాలనీ, కాని కాంగ్రెస్ ఎదిగిన రద్దుచేసి ఎన్నికలు జరపవలసిందిగా సలహా ఇస్తానని అభిప్రాయపడ్డార

తొలి 20 రోజులలో 25 వేలమంది అరెస్టు

కేరళ ఉద్యమం నడిచిన తీరు: దాదాపు 6 వేలమందికి జైలు

తిరువనంతపురం, జూలై 1: ప్రస్తుత ఆందోళన సందర్భంలో జూన్ 13 30 తేదీల మధ్య 24 961 మందిని పోలీసులు అరెస్టుచేయటమో తొలగించటమో, జరిగిందని అధికార రీత్యా ఇవ్వాళ ప్రకటిత మైంది

వీరిలో 6 820 మంది శిక్షింపబడి, జైళ్ళకు పంపబడ్డారట

పోలీసులు పట్టుకొన్న వారిలో చాలా మంది దరిమిలాను విడిచిపెట్టారనీ, అట్లా విడిచిపెటబడిన వాళ్ళు మళ్ళీ ఆందోళనలో చేరిన సందర్భాలు తక్కువ అనీ కాదనీ, తాము చేపట్టిన పనికి తగిన ప్రతిఫలం ముట్టినమీదటనే వీరు ఇట్లా చేసివుంటారని అనుకోవచ్చు పని కూడా అధికార ప్రకటనలో వుంది.

గురువారం ఘటనలు

ఇవ్వాళ తిరువనంతపురంలో లాఠీ ధార్లీ బడిగరలో పెత్తాలవార్లి జరిగినట్లు తెలిసింది

రెండుచోట్ల కూడా పోలీసుల మందు పికెటింగు చూడబోయిన జనం పోలీసులపై రాళ్ళు రువ్వటం, చెదిరి పారుతుంటే పోలీసులు మూలంగా ఇది జరిగాయాట.

బస్సుల మందూ, లోట్ల మందూ కూడా, ఎక్కువగా విద్యార్థులు పికెటింగు చేయటం జరిగినట్లు వార్తలు వచ్చాయి.

మొత్తం మీద ఈ రోజున అరెస్టు అయిన వారితేగేం తొలగింపబడిన వారితేగేం సుమారు 1800 మంది వుండి వుంటారని తెలిసింది

రిపబ్లికన్ పార్టీ పోలిట్బ్యూరో వారు ఈ నెల 26వ తేదీనుంచి మంగళూరు నుంచి బయలుదేరి రాజధానికి యాత్ర జరపటానికి నిశ్చయించారు. ఆగస్టు 9-వ గమ్యస్థానం చేరేటట్లు ఏర్పాటు కమ్యూనిస్టు నాయకుల్లో మొదటివారి పాదయాత్ర కాలేజీల వద్దనూ జరిగింది. విద్యార్థులు ఆ పని చేశారనే పాపు చూపి పోలీసులచేత విద్యార్థులను చావబాదిస్తున్నారని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రమంత్రిమండలిసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూలై 1 కేరళ పరిస్థితిని-ముఖ్యంగా కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఆమోదించిన తీర్మానం దృష్ట్యా-కేంద్ర మంత్రివర్గానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వివరించినట్లు తెలిసింది నేటి మంత్రివర్గ సమావేశంలో శ్రీ నెహ్రూ కేరళ పరిస్థితిపై మాట్లాడారు

కెరళలో ఉమ్మడి రాజీనామాల సంకల్పం,

కాంగ్రెస్ అధిష్ఠానవర్గ విముఖత

న్యూఢిల్లీ, జూన్ 29 కేరళలో పికెటింగును యింకా కొంతకాలం పాటు కొనసాగించాలనీ లేక విరమించాలనీ అనే అంశాన్ని గురించి పార్లమెంటరీబోర్డు నేడు ముఖ్యంగా చర్చించినట్లు తెలుస్తున్నది ఇకమీదట ఈ ఆందోళనను ఏ పద్ధతిలో డిపించాలనీ అనే విషయమై గూడా బోర్డు చర్చించింది. కేరళ కాంగ్రెస్, ఏకైకాలో తీ భక్కలో ఆందోళనను ప్రారంభించే ముందు కేంద్రం అమోదం పొందాలని పదేపదే చెప్పినట్లు తెలుస్తున్నది కాబట్టి ఇప్పటికే ఆ పనిపై ఢిల్లీ నుంచి ఒక్క మ్యుడిగా ప్రతినిధులు ఇక్కడ కు వచ్చి పోయారనీ, ఇప్పుడు ఈ పక్షాలన్నీ ఆందోళనను ఏ పద్ధతిలో కొనసాగించాలనీ అనే విషయమై ఆలోచిస్తున్నాయనీ తెలుస్తున్నది

కేరళ కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే ఢిల్లీలో ఉన్నారు. వీరు ఈ రోజున ఆలోచనలు జరిపి, రేపు ఢిల్లీ నుంచి తిరిగి వెళ్ళవలసి వుంటే, శ్రీ నెహ్రూ కలవటానికి ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు మేలుకలుగజేసే అభ్యుదయకర విధానాలు అమలు జరిపి పేరు పొందాలి ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు మేలుకలుగజేసే అభ్యుదయకర విధానాలు అమలు జరిపి పేరు పొందాలి అనీ వ్యతిరేకంగా కూడా అభ్యుదయ వ్యతిరేక కక్షలు ఉద్యమం నడిపించే ప్రమాదం ఉన్నది"

ఎన్నికలకు కమ్యూనిస్టుపార్టీ సన్నకోవాలి

లోహియా సూచన

విజయవాడ, జూన్ 30 కేరళ సమస్యకు పరిష్కారమార్గం అక్కడ తిరిగి ఎన్నికలు జరపాలన్న ప్రధాని సూచనకు కమ్యూనిస్టుపార్టీ అంగీకరించి వుంటే, శ్రీ నెహ్రూ కంటే వారే ఎక్కువ ప్రజాస్వామ్య భావాలు గల వారని లోకానికి చెల్లడి అయ్యేదని పార్టీకి చెందిన పెద్దమనిషి శ్రీ రాంమనోహర లోహియా నిన్న పి టి ఐ వారితో అన్నారు. నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగంలో నిర్దేశించిన వ్యవధిలో కంటే ఎక్కువగానే ఎన్నికలు తరుచు జరుగుతూ వుంటాయని చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

"ఒరిస్సా, బొంబాయిలలో క్లిష్ట పరిస్థితులు తేర్పడినప్పుడు కాంగ్రెస్ తిరిగి ఎన్నికలు జరపలేదు నిజంగా ఈనాడు కేరళ కల్లోలం అదుపాలంటే ఎన్నికలే శరణ్యం కమ్యూనిస్టులే గనుక ఒప్పుకుంటే ఎంతో బాగుండేది అయినా బాగోలేదుకు పప్పుకుంటాగానీ బాగ్లూ, పిల్లూ అంతా ఒకే గోత్రీకులు గదా?"

కేరళ ఉద్యమం

శ్రీ నాగిరెడ్డి వివర్ణ

కర్నూలు, జూలై 1: కేరళలో ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమం పలితంగా అక్కడి కమ్యూనిస్టు మంత్రివర్గం అధికారంలోనుంచి తొలగక తప్పని పరిస్థితి ఏర్పడటంవల్ల కమ్యూనిస్టులు కంటే కాంగ్రెసుకే ఎక్కువ ప్రయోజనం సంభవిస్తుందని లోక్ సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి నాగిరెడ్డి ఇక్కడ హెచ్చరించారు ఇతర రాజకీయపక్షాలతోకలసి కాంగ్రెసు కేరళలో పాగిస్తున్న ఉద్యమం రాజ్యాంగానికి విరుద్ధమని శ్రీ నాగిరెడ్డి అన్నారు బహిరంగసభలో ఇంకేమన్నారు అనేవి ఇట్లా చెప్పారు. "కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు జరిపిన అభ్యుదయకర విధానాల ఫలితంగానే కేరళలో ఉద్యమం ప్రారంభమైనదని ప్రధాని శ్రీ నెహ్రూ గమనించాలి ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు మేలుకలుగజేసే అభ్యుదయకరవిధానాలను అమలు జరిపితే వాటికి వ్యతిరేకంగా కూడా అభ్యుదయ వ్యతిరేక శక్తులు ఉద్యమం నడిపించే ప్రమాదం ఉన్నది"

కాంగ్రెసు కమ్యూనిస్టు ఒప్పందం భాయం

గుంటూరు జూన్ 29 కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై కాంగ్రెసువారు ఆందోళన అలజడి లేవదీయకుండా ఉండాలంటే మిగతా రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలకు కమ్యూనిస్టులు చికాకు కలిగించరాదని, ఒక సూచనను అగ్రనాయకులు చేయవచ్చని ఆ ప్రాంతి పదికి పై ఉద్యోగులకు తప్పకుండా ఒప్పందం కుదరవచ్చని, పోలిట్బ్యూరో సభ్యుడు శ్రీ రాం మనోహర లోహియా మొన్న గాంధీపార్కులో జరిగిన బహిరంగసభలో చెప్పారు

ఇతర పక్షాల ప్రభుత్వాల పట్ల భేదభావం

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తీర్మానంపై కమ్యూనిస్టుపార్టీ విమర్శ

త్రివేంద్రం, జూలై 1 కేరళదుగురించి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు చేసిన తీర్మానం, కేంద్రంలోను, ఇంకా 18 రాష్ట్రాలలోను పరిపాలనం సాగిస్తున్న పార్టీ నాయకత్వానికి తగినట్లుగా లేదని, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం నేడు తీర్మానం చేసింది

"కేరళలో కొత్త ఎన్నికలు పెట్టాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చేసిన వాదం అంతా పోకడగా వుంది ఆ పాలన్నే తక్కిన 18 రాష్ట్రాలలోను, కేంద్రంలోనూ, పట్టించడానికి ఈ బోర్డు ఎంత మాత్రం సిద్ధంగా లేదు దీనిని బట్టి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు కాంగ్రెసేతర ప్రభుత్వం నెల్లుతున్న కేరళ రాష్ట్రంపట్ల ఒక రకమైన ప్రమాణాలను కాంగ్రెస్ ఏలుబడిలో వున్న రాష్ట్రాలపట్ల, మరో రకమైన ప్రమాణాలను అనుసరిస్తున్నట్లు, రూఢి అయిపోతోంది" అని గూడా కేంద్ర కమ్యూనిస్టు కార్యవర్గం ఈ తీర్మానంలో విశదం చేసింది.

"కేరళలో కొత్తవాలను గురించి విచారణ జరిపించడం అవసరమంటూ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు తీర్మానంలో వున్న ఉద్దాటనను చూస్తే ప్రభుత్వాన్ని, కమ్యూనిస్టు కార్యవర్గం తన తీర్మానంలో తేలా అన్నది: "కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఈ తీర్మానాన్ని చూచి ఎవరూ మోసపోరు. కాంగ్రెస్ ప్రభుత్వాల పద్ధతి లేదిటో జేగానికి తెలియనివి కావు బొంబాయి రాష్ట్రంలో ద్విభాషా రాష్ట్ర వ్యతిరేక కోద్యమం పందిర్వంలో, అక్కడి ప్రభుత్వం కాల్పులు జరిపించి, ఒక్క బొంబాయి నగరంలోనే 105 మందిని చంపించినట్లు అధికార ప్రకటనలవల్ల నే నిజమైపోయింది యీ కాల్పులను గురించి న్యాయబిగా రణ జరిపించాలని ఆంతా కోరుతూనే వున్నారు. కాని ఈ రోజువరకు, అక్కడ విచారణ జరిపించే ఆలోచన వున్నట్లుగూడా కన్పించడంలేదు ఈ విషయాన్ని గూర్చి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు జేగానికి పంపాయిపీ చెప్పకోవలసి వుంది అంతేగాక, ఇంకా రాలా రాష్ట్రాలలో గూడా కాల్పులు జరిగాయి లాఠీ ధార్లీలు జరిగాయి ప్రిపంటివి జైళ్ళన్ పట్టాన్ని ఉపయోగించడాలు జరిగాయి. 144 సెక్షన్ విస్తారంగా ప్రయోగించడం జరిగింది మామూలు ప్రేడ్ యూనియన్ ఆందోళనలను, కిసాన్ సభ ఆందోళనలను, ఇంకా యితర ఆందోళనలను, అణచడంకోసం, ఈ పద్ధతులను ఈ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాయి ఈ సంగతులను గురించి, తాను ఏమి విచారణ జరిపించింది, దేనికి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చెప్పుకోవలసివుంది

"కేరళలో అభ్యుదయకరమైన ప్రభుత్వం పడుతూవుంటే, దానిమీద జరుగుతున్న కుట్రలో కాంగ్రెసు పంథ, ప్రధానమంత్రిగూడా చేరి, శేషలిక్కు పర్టీ జాయర్ సర్వీస్ సొసైటీ ముస్లిం లీగు మొదలైన మతశక్తులతో చేతులు కలిపి, ఇట్లా చేయడం పరమ దురదృష్టకరంగా వుంది ఇప్పుడు యీ పైన పేర్కొన్న శక్తులలో అన్ని శక్తులు ధూమిపంస్కరణలమీద, ఇతర పాంక్షి కాళ్ళుదయ కార్యక్రమాలమీద బద్ధ విరోధం చాటివున్నాయి అట్లా అని, యీ వర్గాలన్నీ బహిరంగంగా పెబుతూనేవున్నాయి

"కేరళలో కాంగ్రెసేతర ప్రభుత్వం పట్ల కాంగ్రెస్ నాయకత్వం చూపిస్తున్న యీ అసహనభావంవల్ల, అభివృద్ధి కార్యక్రమాల అమలువిషయంలో పక్షపాతవిధానం పనికిరాదంటూ, పిరుకొడుతున్న కబుర్లన్నీ, పచ్చి పేరాకోళాలక్రింద తేలిపోతున్నాయి కేరళలో అభివృద్ధి పనులు కమ్యూనిస్టు ప్రభుత్వం ఎంతమాత్రం అవరోధంగాలేదు ఆ అవరోధం కాంగ్రెస్ నాయకత్వం వైఖరిలోంచి వస్తోంది అభివృద్ధి కార్యక్రమాలన్నీ సుష్ఠుగా అమలు జరగాలంటే, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులను, కేరళ ప్రభుత్వంలో లిసి పనిచేయవలసిందిగా, ఆజ్ఞాలు ఇవ్వాలి

"కాని కాంగ్రెస్ పంథగాని, ప్రధానమంత్రిగాని అట్లు చేయడం లేదు తమ ప్రభుత్వాలు అధికారంలో వున్నచోట్ల, ఏ రకమైన పాంక్షి— అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచవలసిందిగా చెబుతున్నారో, వాటిని నిజంగా అమలు పరుస్తున్న ఏ కేంద్ర రాష్ట్రప్రభుత్వమైన జరుగుతున్న కుట్రలో కాంగ్రెస్ పంథ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పడిపోవడం పరమనిదాన్ని కల్గిస్తున్నది

"కేరళలో విద్యాపట్టాన్ని గూర్చి మంతనాలు జరిగేలోపల ఆపట్టాన్ని నిల్వచేయవలసిందిగా, ఈ బోర్డు కోరడం స్కూలు మేనేజర్లకు ప్రత్యక్షాలే చేయడంగా వుంది ఇంతవరకు ఈ మేనేజర్లు అధ్యాపకుల కోర్కెలను తున్నిలెంచకుండా కాలక్షేపం చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఈ పట్టం అమలుకే పూర్తిగా నిల్వచేయాలని కోరడం, యజమానులకు ప్రత్యక్షాలం కెయ్యడమే అవుతుంది

అయితే కేరళలో కేంద్రం ప్రవేశం పెట్టుకోవాలని మాత్రం ఈ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు అనడం లేదు అందుకోరణం లేకపోలేదు కేరళలో అట్లా కేంద్రం ప్రవేశం పెట్టకోడానికి వీలైనటువంటి పరిస్థితులు లేవు కాని ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు మాత్రం పోరాటాన్ని తీవ్రతరం చేయడాన్ని గురించి బహిరంగంగా మాట్లాడుతున్నారు. రాజ్యాంగంలోను 356వ క్లాజుకు కేంద్రం కేరళ మీద ప్రయోగించుకోవలసి కోరికలు తేలిపోట్లు మాట్లాడుతున్నారు అంటే అభివృద్ధి కాంగ్రెస్ నాయకత్వం, పేరిని అటువంటి పనులు చేయవలసిందని అప్పుడు కేంద్రం ప్రవేశం పెట్టకు నేందుకు తగిన వ్యాఖ్యం ఏర్పడుతుందని ప్రోత్సహిస్తున్నట్లు విశదం

రాజకీయబాధితుల పిల్లలు విద్యాసౌకర్యాలు పొందేపద్ధతి

హైదరాబాదు, జూలై 1 ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిబంధనల ననుసరించి రాజకీయబాధితుల పిల్లలకు ప్రభుత్వంవారు ఇవ్వదలచిన విద్యాసౌకర్యాలను పొందుటకు తమ బిడ్డలు చదువుతున్న విద్యాసంస్థ ద్వారా విద్యాశాఖ డైరెక్టరుకు దరఖాస్తులు పంపుకోవలసి వుంటుంది

కుటుంబ ఆదాయం రు 300కు మించని రాజకీయబాధితులబిడ్డలకు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివేవారికి ఆర్థికంగా సహాయం చేసే ఎత్తుకు మొత్తాన్ని ప్రభుత్వంవారు నుంజూరుచేసినపంగతి తెలిసింది

ఈ పథకము క్రింద జాతీయ కాంగ్రెసు హైదరాబాదు సిటీ కాంగ్రెసు యూనిటీయూనియన్ పక్షాన స్వాతంత్ర్యపోరాటాలలో కనిపం అరు వెలలు తెలుగితే పడినవారిని రాజకీయ బాధితులుగ నిర్వచనం చేశారు దరఖాస్తుదారులు జైలు శిక్షకు అనుభవించినట్లు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, జిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు, లేదా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడినుండి నృపత్రం తీసుకొని పంపాలి

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, జూలై 1 ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ నెల 27 వ మైసూరు పడితారని తెలిసింది అక్కడ మైసూరు నాలుగు రోజులు వుంటారట

సమాజ వికాస కార్యక్రమానికి సంబంధించిన సమావేశం ఒకటి యీ నెల 28 నుంచి 6 రోజులపాటు మైసూరులో జరగనున్నది ప్రధాని ఆ సమావేశంలో పాల్గొంటారు.

ఆ తర్వాత 28, 29 తేదీలలో అక్కడే జరగనున్న రాష్ట్ర సహకార మంత్రుల సమావేశంలోకూడా ప్రధాని పాల్గొంటారు

డాక్టర్ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, జూలై 1 ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రేపు 4 వ తేదీన బయలుదేరి ప్రపంచ పర్యటనకు పదుతున్నారు వీరు ముందు ఫిలిప్పీన్సు, తర్వాత అమెరికా, ఆ తర్వాత పశ్చిమ జర్మనీలకు 26 వ తేదీకి తిరిగి ఢిల్లీ చేరుతారు

అంతర రాష్ట్ర నీటి వివాదాలు

కేంద్ర ప్రభుత్వంచే సంబంధనల తయారి

న్యూఢిల్లీ, జూన్ 30: అంతర రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు రూపొందించి నట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది రెండు లేదా అంతకుమించిన రాష్ట్రాల మధ్య నదీజలాల వివాద పరిష్కారానికి ఈ నిబంధనలు తయారు చేశారు పరిష్కార పథం నియమానికి సంబంధించిన అంశం కూడా దీనిలో పేర్కొన్నారు.

1956 అంతరరాష్ట్ర నీటి వివాదాల చట్టం అనుసరించి యీ నిబంధనలు రూపొందించారు నీటిని త్వరలోనే అధికారిక గెజెట్‌లో ప్రకటిస్తారు

పొగాకు పరిశోధన విక్రయ సౌకర్యాలు

ప్లానింగ్ సబ్‌కమిటీ పరిశీలన

హైదరాబాదు, జూలై 1: పొగాకు ప్లానింగ్ ఉపసంఘం పోయిన వారంలోనే ఇక్కడ కేంద్రసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ మెహతా అధ్యక్షతన సమావేశమై పొగాకు పరిశోధన విక్రయాల సమస్య అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను పరిశీలించారు.

పరిశోధనా కేంద్రమును పటిష్టం చేయాలని, పొగాకు సహకార సంఘాలను ప్రోత్సహించాలని, రెక్కలాజికల్ కేంద్రాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు

పుత్తిరిదారులకు మేలురకం విత్తనాలు ఆర్థికసహాయం చేసేవిషయం కూడా ఉపసంఘంవారు గమనించారు

శ్రీయుతులు వి ప్రభాకరరావు, యం జాగేశ్వరరావు, జాన్ జయంతి పటేలు వ్యవసాయశాఖ డైరెక్టరు పృథ్వీరాజ్, వి వి కాలకృష్ణ, వెంకటప్పయ్య, జాగల్ కిషోర్ పోద్దార్, ఇ జి విల్సన్ (బ్రయల్ టి డి) మోహన్‌లాల్ పటేల్, జాగి ఎస్ మూర్తి, సంఘం కార్యదర్శి జాన్ జయం ఎస్ పటేల్ సమావేశంలో పాల్గొన్నవారిలో వున్నారు

అవుతోంది

"కాంగ్రెస్ నాయకత్వం యొక్క ఈ వైఖరిని కేరళంలోని ప్రజా స్వామ్యప్రియం భావుకులయిన మిత్రులంతా ఖండిస్తారని, కాంగ్రెస్‌లో వున్న ప్రజాస్వామ్యవాదులు గూడా తీవ్రంగా పాల్గొని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుతీర్మానంలో కేంద్రమంత్రివర్గం తీర్మానంలో కాంగ్రెస్ నాయకత్వం వైఖరి మారేటట్లు చూడగలరని, ఆశిస్తున్నాను.

మధుర మిల్లులో కార్మిక తగాదా

కమ్యూనిస్టు నాయకుల నిరాహారదీక్ష విరమణ

మధురై, జూలై 1 ఇక్కడి జవుళి మిల్లులో కార్మికవివాదం మిల్లుల యాజమాన్యపక్షాన ప్రారంభించిన నిరాహారదీక్షను కమ్యూనిస్టు నాయకులు విరమించుకున్నారు

ఈ తగాదాలో న్యాయ సంబంధమైన హక్కులకు భంగంలేకుండా కేంద్రమంత్రి కార్మిక కమిషనర్ సంప్రదింపులు కొనసాగించగలరని ప్రతిపక్షాల నాయకులు హామీఇచ్చినట్లు కమ్యూనిస్టు నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు జూన్ 12 వ తేదీన కలెక్టరు జరిపిన సమావేశంలో ఆ భాగ్రేడ్ యూనియన్ కాంగ్రెసు కోరిందికూడా ఇదే

కమ్యూనిస్టు నాయకులు ఇవాళ ఉదయం 10 గంటలకు నిరాహారదీక్షను విరమించారు

శ్రీ కల్యాణసుందరం మద్రాసులో నిన్న ముఖ్యమంత్రిని కార్మికమంత్రిని కలుసుకొని కార్మిక కమిషనర్ శ్రీ టి యస్ లక్ష్మీనారాయణన్ ప్రాపించిన లేఖ కొరకాదాని ఉపవాసంచేస్తున్న నాయకులకు అందజేశారు ఆ పుత్తరంలో తగాదా పరిష్కారమవుతుగాను జూలై 4 వ తేదీన మద్రాసులో సంప్రదింపులు జరుగగలవని చెప్పి నాయకులను నిరాహారదీక్షను విరమింప వలసిందిగా కోరారు

నేపాల్‌లో ప్రత్యేకం

అమెరికా రాయబారి

వాషింగ్టన్, జూన్ 29: నేపాల్ రాజధాని ఖాట్మండూలో అమెరికా త్వరలో రాయబారి కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నదని విదేశీ వ్యవహారాలశాఖ ఈనాడు ప్రకటించింది

ఇంతవరకు భారతదేశంలోని అమెరికా రాయబారి నేపాల్ కుకూడా రాయబారిగా వ్యవహరిస్తున్నారు.

"ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు పెంపొందించుకుకు ఉభయ ప్రభుత్వాలు పన్ని హితం అయ్యేందుకు ఇప్పుడు రాయబారి కార్యాలయాన్ని వెలయల్పుతున్నట్టు, విదేశీ వ్యవహారాలశాఖ, నేపాల్ రాయబారి కార్యాలయం సంయుక్తంగా ప్రకటించాయి

భారతీయుల సమస్య

దక్షిణాఫ్రికా ప్రధాని ప్రకటనపై విమర్శ

కేప్‌టౌన్ జూన్ 30: దక్షిణాఫ్రికాలోని భారతీయుల విషయంలో తీర్మానం చేసుకోవటమని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెండ్రిక్ వర్వర్డ్ భారతదేశాన్ని అహ్వానించినట్లు ప్రతిపక్ష నాయకుడు శ్రీ డగ్లస్ మిచెల్ ఈ నేత దక్షిణాఫ్రికా పార్లమెంటులో విమర్శించారు.

డాక్టర్ వర్వర్డ్ నిన్న నిరుద్యోగులు అయిన భారతీయుల గురించి ప్రస్తావిస్తూ, దానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం బాధ్యత వహించదని, "వారిబాధ్యత స్వీకరించాలని కోరుతున్న వారే వహించవలసి ఉంటుం"దని ప్రకటించారు.

ఈ ప్రకటనను ఆధారం చేసుకొని భారతదేశం విశ్వరాజ్య సమితిలో దక్షిణాఫ్రికాకు విరుద్ధమైన ప్రచారం చేస్తుందని శ్రీ మిచెల్ హెచ్చరించారు

నైవెల్లీ లిగ్నైటు ఉపశక్తి విలువ

ప్రయోగాల ఫలితాలు

న్యూఢిల్లీ జూన్ 29 నైవెల్లీ లిగ్నైటు గనులలో జరిగిన లిగ్నైటు ఉష్ణశక్తి పొనుకు 4800 బ్రిటిష్ థెర్మల్ యూనిట్లకు సమానమని యీ మధ్యనే జరిగిన ప్రయోగాలను బట్టి తెలిసింది

దాదాపు రెండున్నర టన్నులనుండి లిగ్నైటు పొనుకు 12 వేల బ్రిటిషు థెర్మల్ యూనిట్ల ఉష్ణశక్తిగల ఒక టన్ను మేలిరకం బొగ్గుకు సమానం

నైవెల్లీ వద్ద 100 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో లిగ్నైటు గనులున్నాయి అక్కడ 300 కోట్ల టన్నుల లిగ్నైటు లభించగలదని అంచనా వేశారు అక్కడ గని త్రవ్వకం కార్యక్రమానికి 1957 మే 20 వ తేదీని ప్రధానమంత్రి ప్రారంభోత్సవం జరిపారు

ఫ్యాక్టరీ గోడకూలి 4 గురి దుర్మరణం

బొంబాయి, జూలై 1 ఉత్తర బొంబాయిలోని కాలబాపి వద్ద ఒక ఫ్యాక్టరీ గోడకూలి నలుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు మరో ముగ్గురు గాయపడ్డారు.

ఈ ఉదయం పెనుగాలి, వర్షపు వల్ల యీ ప్రమాదం సంభవించింది గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు

ఓవర్సీర్స్ కోర్సు, ఏలూరు.

Estd 1954

SSLC లేక మెట్రిక్ విద్యార్థులు (ప్యాసైన-తప్పిన) ఈ కోర్సు చదువవచ్చును కాంపోజిట్ లెక్కలు అవసరములేదు ఈ కోర్సు ప్యాసైనవారు మార్కుల ద్వారా ఉద్యోగములు పొందవచ్చును జీతము రు 90/-నుండి రు 280/-వరకు పొందవచ్చును లాడ్జింగు ఉచితము, ఈ కాలేజీలో ప్యాసయిన వారందరు నూటికి నూరు మంది ఉద్యోగములో మన్నారు క్లాసులు 1-7-59వ తేదీనుండి ప్రారంభమగును ప్రాస్పెక్టసునకు 50 వ పైసా యం ఓ ద్వారా పంపవలెను. ప్రిన్సిపాల్

పాలిటెక్నికల్ కాలేజి ఏలూరు

కాఫీ బోర్డు, బెంగుళూరు

1959 జూన్ 25 వ తేదీన మైసూరునందు జరిగిన కాఫీపూల్ విక్రయంలో టోపు వర్గపార్లకు యీ క్రింద తెలిపిన గ్రేడ్ల కాఫీ సువదేశంలో ఖర్చుపెట్టే నిమిత్తం విడుదల చేయబడినది

వరుస నెం	బ్రాండ్, గ్రేడ్	కిల్లోస్ పరిమాణం	రు 50 కిల్లోస్ లేక 112 పౌన్లు కూలం ధరల వివరం (రూపాయలలో)	
			పోస్టులవద్ద	పర్యన్నవద్ద
ప్లాంటేషన్				
1	ప్లాంటేషన్ ఎ	1,25,794	220/15 నుండి	240/20 వరకు
2	, బి	38 865	206/- ,,	225/15 ,,
3	, టి	78,518	182/- ,,	218/55 ,,
4	,, పి బి	50 169	225/- ,,	247/70 ,,
5	,, బోల్డ్	18 418	200/- ,,	225/85 ,,
	మొత్తం	2 91 864		
అరబికా చెర్రీ				
6	అరబికా చెర్రీ ఎ	12 264	190/55 ,,	222/05 ,,
7	,, బి బి	28,150	177/- ,,	186/95 ,,
8	,, ఫ్లాట్స్	15,884	180/10 ,,	192/70 ,,
9	,, పి బి	82,054	198/40 ,,	212/50 ,,
10	, స్ట్రైట్ ఎ	998	202/50	
11	,, స్ట్రైట్ ఫ్లాట్స్	2791	186/95	
12	,, చెర్రీ బోల్డ్	14859	180/95 ,,	160 95 ,,
13.	,, పెయిల్ సండ్రు బోల్డ్	2600	192/-	
		1,04,080		
రోబస్టా				
14	రోబస్టా చెర్రీ ఫ్లాట్స్	1,11,175	151/75 ,,	154/90 ,,
15	,, బిబి	27800	151/- ,,	154/95 ,,
16	, పి బి	78,190	152/70 నుండి	158/95 ,,
17	,, బిఎల్ బిఆర్	50,188	151/60 ,,	141/20 ,,
18	,, బిట్స్	209	90	
19	,, ఎస్ట్ హాడ్ బోల్డ్	180040	151/60 ,,	154/95 ,,
20	,, పి.ఎంటి ఫ్లాట్స్	210	152/15	
21	పి.ఎంటి పిబి.	60	152/50	
	మొత్తం	8 92,517		
	అంతా కలిసిన మొత్తం:	7,88,761		

వాడకదార్లు తమకు కావలసిన గ్రేడు, పరిమాణం, తమ సమీపమందు నుండే డీలర్లనుండి పొందగా రడమైనది

బెంగుళూరు 27-6-59 } జి ఎస్ శ్రీనివాసన్ ఐ ఏ ఎస్ చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు



బ్రాకెట్టులు మెసర్సు దామోదరం & కంపెనీ, 118, నయనప్ప నాయకన్ వీధి, మద్రాసు

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును గురించి ఆశ్చర్యకరమైన వార్తలు

భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అయాచితంగా వచ్చిన యోగ్యతా విరూపక జాబులు ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క అమోఘమైన విలువను ఋజువు పర్చుచున్నవి.

ఇటీవల జరిగిన ఫోర్‌హాన్స్ మెరిపే చిరునవ్వు పోటీ కాలంలో భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అనేక యోగ్యతా విరూపక జాబులు వచ్చినవి అవి ఫోర్‌హాన్స్' టూత్‌పేస్టుయొక్క అమోఘమైన విలువను ఋజువు పర్చుచున్నవి

ఈ స్వీయ గాథలను చదవండి:

ఇప్పుడు నా వయస్సు 65 ఏళ్ళు నాకు కృత్రిమ దంతాలు లేవు నా వంద్లేమాత్రమూ అరుగలేదు వయసుగల్గి నాకు లేదు నాకంద్లు సంపూర్ణమైనదృఢతగా వున్నవి ... ఇదే కథ ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును తరుచుగా వాడుతుంటాను లేక పామాన్య తలిస్వరమంతా నివారించును

"1953 లో నేను ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడుట ప్రారంభించాను అంతకుముందు నా వయస్సుగల్గినంతటి నాకు ఎక్కువగా పెత్తడి వాడుతుండెను తరువాత నేను వా

8 వ క్రిక్కిరిసిన వారం
సెలెక్ట్—మద్రాసు
రోజూ మ॥8-15, సా॥6-30, రా॥9 30
శాశ్వత పుణ్యధామాలు ఇదీ కాశీ వారి మూడో పుణ్యయాత్రలు ఇదీ కాశీ పురి, రామేశ్వరం, ద్వారక, కాశీ, కైలాస్, ఇంకా 296 పుణ్యక్షేత్రాలు
గేజాకలర్ లో
"లీలాయాత్ర" (పవిత్ర భారత దేశం)
* జయమాల * సుహీపాల్

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) అలువిడి, మదరాసు 17

జనతా కాలేజి,
గుంటూరు-1
కనీసము S S L C, మెట్రిక్, ప్యాసయినవారు భారత ప్రభుత్వము చే రిక్రూట్ కాబడి, గొప్ప ఉద్యోగ అవకాశములు గల A C W A (లండన్) తప్పనవారు డి కాం (ఢిల్లీ బొంబాయి) కోర్సులు చదవ వచ్చును
మెట్రిక్, S S L C, పి యు సి ఇంటర్, బి కాం (ఆంధ్రా) లకు పలు తుణమైన శిక్షణ. పూర్తి వివరములకు రు 1/- M O పంపవలెను
డా॥ కె వి యస్ రావు ప్రిన్సిపాల్

మోటారు మాన్యుయల్
మెకానికల్ భాగము రు 6/-, ఎలెక్ట్రికల్ భాగము రు 6/- స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు 5/- ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/- మెకానిక్స్ గైడ్ రు 5/- అన్నియు తెలుగు పుస్తకములు కోటయజ్ఞ రామకర్మ ఎం ఇ, చింతలపూడి పాలెం ఇందుగు పోను (కృష్ణాజిల్లా)

క్రీడారంగం

మూడవ క్రికెట్ టెస్టుకు భారతజట్టు ఎన్నిక

మన్‌జ్రేకర్ విరమణ: గయకాడ్, బోర్డే, నడ్కర్ణిల పునఃప్రవేశం

లీడ్స్, జూలై 2 ప్రముఖ భారతీయ బాట్స్‌మన్ విజయ్ మన్‌జ్రేకర్ మోకాలికి తగిలిన గాయం పూర్తిగా నయంకాని కారణంచేత ఇంగ్లండు, భారతదేశాల మూడవ క్రికెట్ టెస్టునుంచి విరమించుకొనవలసివచ్చినది రెండవ టెస్టులో గాయపడిన ఓపెనింగ్ బాట్స్‌మన్ గారీ కంట్రాక్టర్ కూడా విరమించుకొన్నారు

అయితే సమర్థుడైన బాట్స్‌మన్ చంద్రకాంత్ పాండే 'ఆల్ రౌండర్ తమ్ముడైన విజయ్ నడ్కర్ణి, కెప్టన్ దత్తాజీరావు గయకాడ్ ఈ టెస్టులో పాల్గొంటున్నారు ఈ ముగ్గురు కూడా రెండవ టెస్టులో పాల్గొనలేకపోయారు

మూడవ టెస్టులో పాల్గొనే భారత జట్టులో మరి కొందరు పేర్కొన్న ఆటగాళ్లు ఉన్నారు డి గయకాడ్ (కెప్టన్) పి రాయ్, పి పాల్ ఎస్ పి సుపే ఎన్ తిమాసే, ఆర్ బి దేశాయ్ సురేంద్రనాథ్, ఆర్ బి పడ్కర్ణి ఎం ఎల్ జయసిమ్హా పి ఉమ్రిగార్ పాల్గొన్నారు

పోటీ స్థానంలో తిమాసేను బి కాపర్ కీపర్ గా ఎన్నుకొన్నారు.

ఇంగ్లండు జట్టు మే (కెప్టన్) కౌడ్రే, బారింగ్టన్, బ్లాక్, మార్టిన్ బార్క్ టూస్, పి బ్రూక్ ఎస్, పుల్లార్, గోడ్స్ స్వెట్మన్ ట్రూమన్

మూడవ టెస్టు ఇక్కడి హెడింగ్లే మైదానంలో జరుగుతుంది ఆట జరిగే తేదీలు జూలై 2, 3 4 6, 7

లేవర్‌చే మాకె ఓటమి

వింబుల్‌డన్ టెన్నిస్ సింగిల్స్ ఫైనల్ చేరిక

లండన్ జూలై 1 ఆస్ట్రేలియా ఆటగాడు ఆర్ లేవర్ అమెరికా ప్రతినిధి ఆల్టెస్ పిల్మడో నేడు వింబుల్‌డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్ చేరుకొన్నారు

ఈ యేడాది వింబుల్‌డన్ పోటీలలో పాల్గొంటున్న ఆటగాళ్ళలో ప్రముఖులుగా పరిగణించిన ఎనిమిది మందిలో లేవర్ చేరు వారిలో అయిదవవాడైన పి మాకే (అమెరికా) ను ఈ వారం సెమిఫైనల్ లో లేవర్ ఓడించాడు స్కోరు 11 13 11-9, 10 8 7 9 6 8 తో పోటీ మూడుగంటల 45 నిమిషాలపాటు జరిగింది

రెండవ సెమిఫైనల్ లో పిల్మడో అవలీలగా ఆర్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) ను ఓడించాడు స్కోరు 6-4, 6-0, 6-4

మిక్సెడ్ డబుల్స్ మూడవరౌండు హోటేలలో నేడు ఆర్ మార్క్ (ఆస్ట్రేలియా) కుమారి జె ఆర్ (అమెరికా) 6-3 6-1 స్కోరుతో ఆర్ కృష్ణన్ (భారత్), కుమారి ఇ బూడింగ్ లను ఓడించారు దీనితో కృష్ణన్ వింబుల్‌డన్ హోటేలనుంచి నిష్క్రమించారు

భారత హాకీజట్టు గెలుపు

ఎల్ దరెట్ (కెన్యా) జూలై 1 కూర్పు ఆఫ్రికాలో పర్యటిస్తున్న భారతజట్టు గత సాయంకాలం ఇక్కడి జరిగిన హాకీ పోటీలో 6-0 గోల్సుతో ఎల్ దరెట్ జట్టును ఓడించారు భారతజట్టు ప్రథమార్థంలో మూడు గోల్సు చేశారు

ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి నిర్మాణం

హైదరాబాదు, జూలై 1 క్రీడల పరిశీలక సంఘం సూచనలకు అనుగుణంగా రాష్ట్ర క్రీడా మండలులను పునర్నిర్మించనుని భారత ప్రభుత్వ విద్యాశాఖ రాష్ట్రాల ప్రభుత్వాలను కోరినది ఈ సూచనల ననుసరించి ఇదివరకే అఖిలభారత క్రీడామండలి పునర్నిర్మాణం జరిగినది ఆ మండలిలో 15 మంది సభ్యులు ఉన్నారు

రాష్ట్రాల క్రీడామండలులో 7-9 మంది సభ్యులు ఉండాలని, అందరిని రాష్ట్ర ప్రభుత్వాలే నియమించాలని క్రీడల పరిశీలక సంఘం సూచించినది క్రీడలలో నిపుణులు అయిన వారిని అనుభవజ్ఞులను మాత్రమే క్రీడామండలుల సభ్యులుగా నియమించవలసి ఉంటుంది

ఈ సూచనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి పునర్నిర్మించే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది ప్రస్తుతం ఉన్న రాష్ట్ర మండలిలో క్రీడాసంఘాలు ఎన్నుకొన్న సభ్యులు ప్రభుత్వం నియమించిన సభ్యులు కూడా ఉన్నారు

బి బి సి సమీక్షరిలే

మద్రాసు జూలై 1: ఇంగ్లండ్, భారతదేశాలకు లీడ్స్‌లో జరిగే మూడవ క్రికెట్ టెస్టు ప్రత్యక్ష సమీక్షను ఆకాశవాణి తేదీలలో బి బి సి ప్రచారం చేస్తుంది ఈ సమీక్షను ఆకాశవాణి మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది. దీనిని ప్రతిరోజూ సాయంకాలం 5 30 నుంచి 6-5 వరకు 819 1 మీటరులో మరు 10-15 నుంచి 11 వరకు 311 8 మీటర్లలోను రిలే చేయడం అవుతుంది

నేడు కిశాలేలో జరిగిన హాకీ పోటీలో భారతజట్టు 14-0 గోల్సుతో కిశాలే జట్టును ఓడించాడు ప్రథమార్థంలో ఎనిమిది గోల్సు చేసిన భారతీయ ఆటగాళ్ళ 'పెనాల్టీ' కార్నర్స్' ఆధారంగా అయిదుగోల్సు చేశారు

నేపాల్ నూతన రాజ్యాంగం

మహేంద్ర జన్మదిన సందర్భంగా అమలు

ఖాట్మండు, జూన్ 30 నేటినుంచి నేపాల్ లో నూతనరాజ్యాంగం అమలులోనికి వచ్చింది. ఈ రాజ్యాంగం ప్రకారం నేపాల్ పూర్తి ప్రజాస్వామ్య రాజ్యమైంది దీనికి విరుద్ధంగా పాత శాసనాలన్నీ రద్దుపోయాయి దిని స్థానే నూతన శాసనాలు అమలులోనికి వచ్చాయి

ఎన్నికల అనంతరం గత మే 27 న శ్రీ బి పి కొయిరాలా ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం రాజీనామా ఇచ్చింది తిరిగి శ్రీ కొయిరాలా ప్రధానిగా, పాత వారితోనే క్రొత్తప్రభుత్వం ఏర్పడింది

నేపాల్ రాజు మహేంద్ర 39 వ జన్మదినోత్సవ సందర్భంగా నూతన రాజ్యాంగం నేటినుంచీ అమలులోనికి వచ్చింది శ్రీ మహేంద్ర నిరాడంబరంగా జన్మదినోత్సవం జరుపుకున్నారు రాణి రాజ్యరత్నలక్ష్మి రింగ చేసింది

నేటిఉదయం గుహేశ్వరి ఆలయం వద్ద రాజదంపతుల విగ్రహాలను ప్రధాని శ్రీ కొయిరాలా ఆవిష్కరించారు,

నూతన రాజ్యాంగం అమలు సందర్భంగా పెదఉత్సవాలు ఏమీజరగ లేదు

చక్కెర పరిశ్రమలో వేతనాల నిర్ణయం

వచ్చే సంవత్సరం నివేదిక సమర్పణ

కొయంబాటూరు జూన్ 30 తమ నివేదికను వచ్చే వత్సరంలో ప్రభుత్వానికి సమర్పిస్తామని చక్కెర పరిశ్రమలో ఉద్యోగుల వేతన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు శ్రీ బి బి ప్రసాద్ కేడిక్కడ తెలిపారు కొద్దిరోజులలో తాము ఆంధ్రప్రదేశ్‌కు వెడతామని అక్కడి నుండి గోరఖ్‌పూర్ చేరతామని ఆయన తెలిపారు తరువాత బొంబాయిలో మూకుమై తాము చేకరించిన విషయాలను పరిశీలిస్తారు.

ఇంతవరకూ యీ సంఘం పాట్నా, కలకత్తా, ఢిల్లీ కండీఘర్ బొంబాయి మైసూరులకు వెళ్ళింది పరిశ్రమ లో భారీ పరిశ్రమలకి 104 చక్కెర ఫ్యాక్టరీల నుండి పూర్తి సమాధానాలు, 84 నుండి పాక్షిక సమాధానాలు వచ్చాయి ఇప్పుడు దేశంలో 155 చక్కెర ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి మరో 49 పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం లైసెన్సులు నిచ్చింది

రాష్ట్రంలోని ఏడు చక్కెర ఫ్యాక్టరీలకు చెందిన యజమానులు, ఉద్యోగులు నేడు యీ సంఘంతో సంప్రదింపులు జరిపారు

ఓడియన్ మద్రాసు
రోజూ మా॥ 6; రాత్రి 9 15కు మరియు రాబోవు ఆదివారం ఉ॥ 10 గంటలకు
2,91,732
రెండు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ముప్పై రెండుమంది చూచిరి
ఇంకా జోరుగా వస్తూన్నారు!
మరొక వారం పొడిగింపు
ఒక్క వారం, కడపటివారి పొడిగింపబడి నది తత్ఫలితం సీట్లు దొరకక నిరాశ పొందిన వందలాది ప్రేక్షకులు కోసం!
పిఎల్ బి డెమిట్ల నిర్మించిన
ది లాస్ట్ కమాండ్‌మెంట్స్
సినిమాస్కోప్ మరియు కెప్టన్‌లో పొగమాంజు చిత్రం
రాబోవు చిత్రం
డేనీకే
ఇటీవల నటించిన అత్యంత హాస్యరస చిత్రం
"మీ & ది కర్నల్"

నేడే అర్ధశతదినోత్సవం
బళ్లారి - రాయల్ పిక్చర్ ప్యాలెస్‌లో
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
వారి
ఇల్లరికం
కథ మాటలు:
* జనమ * జానకీశ్వరరావు
* లేలంగి * రమణారెడ్డి
* సుబ్బుడి * ఆరి జానకీశ్వరరావు
దర్శకుడు టి ప్రకాశరావుపాల్గొండుడు.
కర్నూలు-రిట్టరి టాకీస్‌లో
రేపే
NVKR Advtg

గుంటూరు
శేషమహాలులో
నేడే విడుదల
వర్మా పిలింస్ వారి
పైనషేమే హూం
(MAIN NASHE MEN HOON)
రాజ్‌కపూర్, మాలాసిన్హా, నిమీ
సంగీతం శంకర్ జైకిషన్
డైరెక్షన్: వరేష్‌పైగల్
స్వరలో రాజకుమారి టాకీస్ - విజయవాడ
—పూర్ణారిలీజ్
రేడియోలు గెలవండి! ఈ చిత్రములో మీరు ఉత్తమమని తలచిన ఎనిమిది పాటలను క్రమప్రకారం వ్రాసివంపండి సరియైన జవాబు పంపినవారికి మర్నీ రేడియో బహూకరణం. రాజ్‌కపూర్ పాత్రనుగురించి 50 మాటలలో వ్రాసిన ఉత్తమ వ్యాఖ్యానికి మరొక రేడియో బహూకరణ ఎట్రీలు 31 8-59 లోగా మర్నీ రేడియో అఫ్ ఇండియా లిమిటెడ్ డా॥ పి కోకర్ రోడ్డు, పరేల్ బొంబాయి 12 కు పంపండి

★

FLOODLIGHT

నేడెక్రొత్తచిత్రంపడుదల
అశోక్-మద్రాస్
రోజూ మ 3 15,
సా॥ 6 30 రాత్రి 9 30 కి
అశ్వాన్ని బుకింగు
ఉ॥ 9 నుండి మ॥ 12 వరకు
విజోదము నిచ్చే చక్కని చిత్రము
అద్భుతమైన హాస్యము, కమ్మని పాటలతో-కిక్కిస్తే ఫిలిమ్స్
BLACK CAT
(నల్లపిల్లి)
బలరాజ్ సహానీ, మిసుముంతాజ్, జానీవాకర్
సంగీతం: ఎస్ దత్తా

6 వ వారము
ఆంధ్రదేశమంతా దిగ్విజయముగా ప్రదర్శింపబడుచున్నది

భారు ఫిలిమ్సు సమర్పణ
యంజి యార్ పిక్చర్స్ ప్రైవేటులిమిటెడ్
అనగా అనగా ఒక రాజు
డైరెక్షన్: యం.జి.ఆర్
చమ్రిమ యంజి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Sadhakrishna at the Andhra Patrika Press 7 Thambu Chetty St Madras 1 Editor S. Sambhu Prasad Phone Madras 2544 & 21747; Hyderabad 5703.

విశాలాంధ్ర అంతటా విజయవంతంగా ప్రదర్శింపబడుచున్న సాంఘికచిత్రం
4 వ వారం
నేడే చూడండి!

నవశక్తి ఫిలిమ్స్ వారి
నవయుగ రిలీజ్
మాయింటి మహాలక్ష్మి
...సమర్పణ... శ్రీ సారథి (పిక్చర్స్) దర్శకుడు: జి.రామినీడు.....నిర్మాత: పి.గంగాధర రావు

నేడే చూడండి!
అన్ని ముఖ్యకేంద్రాలలో
మేటినీతో ప్రారంభం

మాటలు పాటలు బైరాగి.
సంగీతం టి వి రాజు.
నేషనల్ ప్రొడక్షన్స్ వారి
గొప్పింటి అమ్మాయి
(తెలుగు)
దర్శకత్వము A. భీమ్‌సింగ్...